# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 11, జూన్ 2023 | 16 పేజీలు


## మెడికల్ హబ్‌గా మారనున్న కరీంనగర్

**ఆగస్టు నుండి మెడికల్ కాలేజీలో తరగతులు ప్రారంభించడానికి చర్యలు**

**రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



2వ పేజీలో...

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వం మెడికల్ కళాశాల రాకతో కరీంనగర్ జిల్లా హైదరాబాద్, వరంగల్ తర్వాత్ మెడికల్ హబ్‌గా మారనున్నదని రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం అధికారం కాదని, బాధ్యతని గుర్తించి సేవలందించాలి



16వ పేజీలో...

## తెలంగాణ మినీ ఇండియాగా అభివృద్ధి చెందుతుంది

2లో...

**రాష్ట్రంలో అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతున్నారు**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం మినీ ఇండియాగా అభివృద్ధి చెంది అన్ని వర్గాల వారు స్వేచ్ఛగా అభివృద్ధి చెందుతున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం సుపరిపాలన దినోత్సవం వేడుకలు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించారు.












## పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- సివిల్ పనులపై అధికారులతో జిఎం సమీక్ష**

8వ పేజీలో...




# తెలంగాణ మినీ ఇండియాగా అభివృద్ధి చెందుతుంది





మొదటి పేజి తురువాయి..

తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్లు బిఎస్ లత, మంద మకరంద్, డిసిఎమ్ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్‌రావు, మున్సిపల్ చైర్మన్లు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, కౌన్సిలర్లు వివిధ శాఖల అధికారులు, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇవాళ సుసరిపాలన దినోత్సవం జరుపుకుంటున్నామని, దశాబ్ది వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగులకు సిబ్బందికి, ప్రజలకు, మీడియా ప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ వల్లే తెలంగాణలో సువరిపాలన సాధ్యం అవుతుందని, 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా సిఎం కెసిఆర్ తెలంగాణలో సుపరిపాలన అందిస్తున్నామన్నారు. కెసిఆర్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు.

**తెలంగాణ మినీ ఇండియాగా ఖ్యాతి పొందింది...:** అన్ని ప్రాంతాల వారు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, అన్ని వర్గాల వారికి చట్టసభల్లో అవకాశం కల్పించారని, కుల మతాలకు అతీతంగా ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా, స్థానిక సంస్థల ప్రతినిధులు, కార్పోరేషన్ చైర్మన్లుగా అవకాశం కల్పించారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సుస్థిర పాలన, చక్కటి శాంతిభద్రతల వల్లే తెలంగాణ రాష్ట్రంలో అనేక పెట్టుబడులు పెడుతున్నాయని, ఏ ఆశయ సాధన కోసం తెలంగాణ సాధించుకున్నామో ఆ లక్ష్య సాధన దిశగా అడుగులు పడుతున్నందుకు సంతోషంగా ఉన్నదని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే తెలంగాణ తలమానికంగా నిలుస్తుందని, సిఎం కెసిఆర్ విజన్ ఉన్న గొప్ప నాయకుడు కాబట్టే దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రైతుబంధు, డబుల్‌బెడ్‌రూం, మిషన్ కాకతీయ, భగీరథ, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, కెసిఆర్‌కిట్, టిఎస్ఐపాస్, పారిశ్రామిక ప్రగతి, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలే కాదు మరెన్నో రంగాల్లో తెలంగాణ పురోగతి సాధించిందన్నారు. సామాజిక సంక్షేమానికి మూలాధారమైన విద్య, వైద్యరంగాన్ని బలోపేతం చేసేందుకు కూడా కెసిఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నదని, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ దవాఖానాల్లో వసతులను మెరుగుపర్చిందన్నారు. ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో తీసుకొచ్చిన మిషన్ భగీరథ స్కీమ్ ఓ అద్భుతం, ప్రతి ఇంటికి తాగునీటిని అందిస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ రికార్డులకెక్కింది. గ్రామ జ్యోతి తదితర కార్యక్రమాలతో తెలంగాణ పల్లెలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయన్నారు.





# మెడికల్ హబ్‌గా మారనున్న కరీంనగర్



మొదటి పేజి తురువాయి..

శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంత్రి సందర్శించారు. మెడికల్ కాలేజీలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కళాశాలలో స్టాఫ్ క్వార్టర్స్, హస్టల్, ల్యాబ్, క్లాస్ రూములను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిరుపేదలు సైత్యం వైద్య విద్యను అభ్యసించేందుకే తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఏర్పాటు కరీంనగర్ వాసుల చిరకాల వాంఛ అని, కరీంనగర్‌లో ఇప్పటికే రెండు ప్రైవేట్ మెడికల్ కాలేజీలో ఉన్నాయని, అప్పటికి నిరుపేదలు లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో చదువుకోలేరని, నిరుపేదలు సైతం వైద్య విద్యను అభ్యసించేందుకే సీఎం కేసీఆర్ తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ జిల్లాకు కూడా ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ వచ్చిందని కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాకు సంబంధించిన మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వడంలో ఆలస్యం చేసిందని, దీంతో చాలామంది చాలా రకాలుగా ప్రచారం చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒకసారి నిర్ణయం తీసుకుంటే వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావులు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకువచ్చారన్నారు. ఈ ఆగస్టు నుండి 100 మంది విద్యార్థులతో కరీంనగర్ మెడికల్ కాలేజీలో తరగతులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలోనే క్లాసులు నిర్వహిస్తామని, తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. వేగవంతంగా పనులు చేపట్టి శాశ్వత భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకతో కరీంనగర్ హైదరాబాద్ వరంగల్ తర్వాత మెడికల్ హబ్‌గా మారనుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, నగర మేయర్ వై.సునీల్‌రావు, కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జడ్పి సీఈఓ ప్రియాంక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ఆర్ అండ్ బి అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్త్రాషంలో సుపరిపాలన : మంత్రి గంగుల

**కరీంనగర్ ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ తెలంగాణ స్వరాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సుపరిపాలన వేడుకల్లో మంత్రి పాల్గొని మాట్లాడూతూ.. కొత్తపల్లిలో జరిగిన అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. కొత్తపల్లి మండలంగా అవతరించక ముందు ఎలా ఉండేది, మండలంగా ఏర్పడిన తర్వాత ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. వైకుంఠ ధామాలు, హరితహారం, ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాలపై కులంకశంగా చర్చించారు. స్వయం పాలనలో తీసుకున్న చర్యలతో కొత్తపల్లి మండలం ఇప్పటి వరకు 2 సార్లు ఉత్తమ మండలంగా అవార్డులందుకుందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా భాగస్వామ్యంతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన చేరుకున్నదని అన్నారు. గ్రామపంచాయతీలకు పలు సంస్కరణలతో సమృద్ధిగా నిధులు, విధులు ఇవ్వడంతో అభివృద్ధి అద్భుతంగా కొనసాగుతున్నదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా చారిత్రాత్మకంగా ప్రగతి పథంలో పల్లెలు నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాలతో గ్రామాల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు అయ్యాయి. ఉమ్మడి పాలనలో అధోగతిలో గ్రామాలు ఉండేవి. విధులు, నిధులు ఉండేవి కావని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్ల శ్రీలత మహేష్, జడ్పిటిసి పిట్టల కరుణ, రవీందర్ జడ్పి కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్వో వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితర అధికారులు పాల్గొన్నారు.



# రోడ్లు భవనాల శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యా జిల్లా రోడ్డు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టరు బిఎస్ లత, డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జెడ్పిటిసిలు జాదవ్ అశ్విని, అరుణ, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్‌రావు, కౌన్సిలర్ వొద్ది శ్రీలత, అవారి శివకేసరిబాబు, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్, ఆర్ బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మెగాలోక్ ఆదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకోవాలి

**- మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెగా లోక్ ఆదాలత్‌ను కక్షిదారులు ఉపయోగించుకుని సమస్యలను సత్వరమే పరిష్కారించుకోవాలని మెట్‌పల్లి మెజిస్ట్రేట్ అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం మెట్‌పల్లి మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టులో మెగా లోక్ ఆదాలత్ కార్యక్రమంను నిర్వహించారు. ఇట్టి లోక్ ఆదాలత్‌లో పలు సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారింపబడినట్లు మెజిస్ట్రేట్ తెలిపారు. ఈ మేరకు మెట్‌పల్లి మెజిస్ట్రేట్ మాట్లాడుతూ మెగా లోక్ ఆదాలత్‌తో క్రిమినల్, సివిల్ కేసులు సత్వరమే పరిష్కరించుకోవచ్చునని ఇటువంటి కోర్టు కేసులు కల్గిన వారు ఇట్టి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, వెంకటస్వామి గడ్డం శంకర్‌రెడ్డి, మగ్గిడి వెంకటనర్సయ్య, భానుమూర్తి, శేఖర్, దయాకర్ వర్మ, ప్రతాప్, రాజేశ్వర్‌గౌడ్, రాజ్‌మహ్మద్, సుధాకర్, మగ్గిడి వెంకటనర్సయ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణుల కమిటీ భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణ కమిటీ భవనానికి ఐదు లక్షల నిధులతో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి సర్పంచ్ అరెల్లి సుజాత రమేష్‌తో పాటు విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు. అన్ని కులాల ఆత్మగౌరవం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా కులసంఘాల భవనాల నిర్మాణానికి నిధులు మంజరు చేస్తోందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బీసీ కులవృత్తులకు సహాయం చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల రుణాన్ని అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఇంత గొప్పగా ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనం మందరం ఉండగా నిలవాలన్నారు. అనంతరం గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ కార్యకర్త పెండ్లి సంపత్‌రెడ్డి ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించగా టిఆర్ఎస్ పార్టీ తరపున రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఆయన భార్య అనసూయకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, విశ్వ బ్రాహ్మణ గ్రామశాఖ అధ్యక్షులు కోటగిరి చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కోటగిరి కేంద్రం, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, మియాపురం సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజా కొమురయ్య, సింగిల్ విండో చైర్మన్లు రామచంద్రంరెడ్డి, పురుషోత్తం, నాయకులు దేవయ్య, శ్రీనివాస్‌కుమార్, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, రామచంద్రంరెడ్డి, మల్లయ్య, సదానందం, గంగారం సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, ఎంపీటీసీ కదురు మానస సతీష్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

# భూస్వాముల ప్రయోజనాల కోసమే ధరణి పోర్టల్ సాధిక్ అలీ హైకోర్టు ఆడ్వకేట్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా భూస్వాములకి లబ్దిచేకూరుతుందని పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ అలీ అన్నారు. శనివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ధరణి సమస్యలపై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా ఉన్న సమస్యలను ప్రజలకు తెలిపి వారిని చైతన్యవంతం చేయడానికి 33 జిల్లాల్లో పాదయాత్ర చేశామన్నారు. ధరణిలో కాస్తు కాలం లేకపోవడం ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన పేదల భూములు పట్టాదారు కాలంలో ఉన్న భూస్వాములకే సొంతం అవుతున్నాయి అన్నారు. ధరణి అంటే రైతుబంధు రైతుబీమా వస్తుందని ప్రభుత్వం అబద్దాలను ప్రచారం



చేస్తుండన్నారు. పాసుబుక్ యాక్ట్ 2020 కొత్త ఆర్ఓఆర్ చట్టం ధరణి పోర్టల్‌ను ప్రభుత్వం తీసుకువచ్చిన సరైన సమయంలో పరిష్కరించక పోవడంతో భూ యజమానులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. శివపల్లి గ్రామంలోని 121 సర్వే నెంబర్లు భూములు కొంతమంది పేదలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోకపోవడం వల్ల పట్టాదారు రాజేశ్వరరావు మీదనే ధరణిలో వస్తున్నందున కొనుగోలు చేసిన రైతుల పరిస్థితి ఏంటాని ప్రశ్నించారు. 5859 జీవో కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గజానికి 1100 కట్టాలని అధికారులు భయ పెడుతున్నారని నిరుపేదలు ఎలా కడతారని విమర్శించారు. ప్రభుత్వ భూముల్ని పేదల నుండి లాక్కోవాడనికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో సంకనపల్లి లక్ష్మణ్, కంపల్లి బాబు, రాఘవ, పొన్నాల మల్లయ్య, నరసయ్య, పొన్నాల లచ్చయ్య, నాగమ్మతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునేది కాంగ్రెస్ పార్టీయే

## సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి

## ముచ్చర్లలో కాంగ్రెస్ జెండాపండుగ

## కాంగ్రెస్‌లో పలువురు చేరిక

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఇచ్చిన మాట నిలబెట్టుకునేది ఒక కాంగ్రెస్ పార్టీయేనని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో శనినారం గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో నిర్వహించిక జెండా పండుగ రార్యక్రమంలో కెకె ముఖ్యఅతధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి వుండి రాబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్



పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన మాట నిలబెట్టు కుందన్నారు. ఒకే ఒక సంతకంతో అనాడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తుచేశారు. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కెసీఆర్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం దేవుడెరిగి కనీసం జిల్లాకు ఒక ఉద్యోగం ఇవ్వలేని దౌర్భాగ్యస్థితిలో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తానని నేటివరకు అమలు చేయ లేదని, డబుల్‌బెడ్ రూంలు నియోజకవర్గంలో ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. 13వ ప్యాకేజీ కింద ఉన్న మల్లన్నసాగర్ పూర్తయి, 9వ ప్యాకేజీ కింద ఉన్న ఎగువ మానేరు పనులు పూర్తిచేయించడం చేతకాని దద్దమ్మ మంత్రి కెటీఆర్ అని ఎద్దేవచేశారు. పకులు పూర్తికాక పోవడానికి సమ్మా ధానం చేప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన కెసీఆర్ నేటి వరకు అమలు చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల తండాకు చెందిన గురుసింగ్, విస్లావత్ కిషన్, లింలా నాయక్, మంగల్ నాయక్, గోపాల్, అంజ నేయులు, దాసు, బాబు, లక్ష్మన్, తుకారాం, గగులోతు శంకర్, రాజు, నవీన్. సిరియా నాయక్, బాలునాయక్‌లతో పాటు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు గంగి స్వామి, లచ్చయ్య, అరుణ్‌రెడ్డి, లచ్చయ్య, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించండి

## - ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** సకల సౌకర్యాలు, అత్యున్నత విద్య ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని కాల్వశ్రీరాంపూర్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య పిల్లల తల్లిదండ్రులను కోరారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మన ఊరు మనబడి పథకం కింద లక్షలాది రూపాయల వ్యయంతో మండలంలోని పాఠశాలలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేశామన్నారు. తొలిమెట్టు పథకం ద్వారా చదవడం, రాయడం చతుర్విధ ప్రక్రియల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయుల చేత పిల్లలకు బోధన చేయిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామన్నారు. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్నందున ప్రధానోపాధ్యాయులు, పాఠశాలలు, తరగతి గదులను శుభ్రం చేయించుకోవాలన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిఆర్పిలు తమ ఏరియాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు శాతాన్ని గణనీయంగా పెంచాలని, గ్రామాల్లో డ్రాపవుట్స్ లేకుండా చూడాలని ఎంఈవో ఆదేశించారు. పాఠశాలల్లో ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల్లో చర్చించి వాటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. అపరిష్కృత సమస్యల్ని తన దృష్టికి తీసుకువస్తే, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులకు పంపించి వాటి పరిష్కరించి కోసం కృషి చేస్తానన్నారు.

# శ్రీ బీర్న దేవాలయంలో అన్నదానం చేసిన సర్పంచ్

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బీరప్ప కమరావతి కళ్యాణ మహోత్సవం లో భాగంగా శనివారం చివరి రోజు కావడంతో దిష్టి కుంభం కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేసిన జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధారబోయిన నరసింహ యాదవ్, ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# 12న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఈ నెల 12న సోమవారం పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద ప్రజాహిత వ్యవస్థాపకులు సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు బింగి రాజు తెలిపారు. పార్టీల కతీతంగా ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



జిలాంల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను శనివారం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముంజంపల్లి గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్ సత్యనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకురాలు డా.అనురాధ, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి సంపత్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, గసిగంటి సంపత్, చలిగంటి సంపత్, గట్టు శ్రీధర్ పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన శివమారుతిఎడ్డి ఇటీవల సివిల్స్ ఫలితాల్లో 132వ ర్యాంక్ సాధించారు. కాగా ఆయనను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లా డుతూ శివమారుతిరెడ్డి అయిలాపూర్‌తో పాటూ కోరుట్ల నియోజక వర్గాఇనకి వన్నె తెచ్చాడని, శివమారుతిరెడ్డిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, తాటికొండ బాబు, పెరుమాండ్ల వేణు, ముక్కెర రాజేష్, రేవంత్, నరేష్, రాజేష్, శ్రవణ్, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీజేఎంఏ నూతన నియామకం

కోరుట్ల, ప్రభాతవార్త





తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఆకుల రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోతని ప్రవీణ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం పట్టణంలోని మాస్ట్రో కళాశాలలో శనివారం జరిగింది. నూతనంగా ఎన్నికైన రాజేష్, పోతని ప్రవీణ్‌కుమార్‌లను సంఘ రాష్ట్ర బాధ్యులు నరేందర్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి సన్మానించారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక నూతన కార్యవర్గం ఎన్నిక

కోరుట్ల, ప్రభాతవార్త



జాతీయ చేనేత ఐక్యవేదిక నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ కోరుట్ల మండలాధ్యక్షునిగా పట్టణానికి చెందిన గాంజేగి లక్ష్మీపతి నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లిఖార్జున్, రాష్ట్ర అధ్యక్షుడు మాడ రాజాలు ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికౌన లక్ష్మీపతి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల ద్వారా చేనేత కార్మికుల సమస్యలను గుర్తించి జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల సమక్షంలో సమస్యలు పరిష్కరించి చేనేత సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన అందె సుగుణ, మండలం లోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన అమందు గంగాధర్, తుమ్మ పురుషోత్తం, మండలం లోని తియ్యాయిపల్లె గ్రామానికి చెందిన సుర భీమయ్య-ప్రేమలత, మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన సంకే సుమతలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన న్నం అనీల్, దారిశెట్టి రాజేష్‌లతో పాటూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులున్నారు.

## మనోవరి ఆస్పత్రి ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మనోవరి ఆస ్పత్రి నూతన భవనంలోని మార్చగా అట్టి ఆస్పత్రిని బీఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వికలాంగులకు పెన్షన్ పెంపు పట్ల హర్షం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు జీవన తోడ్పాటు, చేయూతనందించేందుకు రూ. 3వేల 16నుండి 4వేల 16కు పెంచడం పట్ల వికలాంగులు హర్ష ం వ్యక్తం చేశారు. మండలంలోని మాదాపూర్ గ్రామంలో వికలాంగులకు సీయం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ ఆదిరెడ్డి, పెన్షన్ దారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘంలో పునరాలోచన దినం

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజలు తమ ఇంటి లోపల వాడి పక్కన పెట్టిన వాటిని తిరిగి ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రతి శనివారం రీ తింక్ డే నిర్వహించాలని ఆదేశించారు. దీంలోని భాగంగా మహిళా సంఘాలకు చెందిన సభ్యులు ఇళ్ల లోపల వాడకుండా ఉన్న పాత దుస్తువులు, ఆటవస్తువులు పాదరక్షలను తీసువచ్చి రీ తింక్ డే సందర్భంగా ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, మెప్మా ఇంచార్జీ, టీఎంసీ సంధ్య, సీఓ శివకుమార్, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు డబ్బులు విడుదల చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



గత రెండు నెలల నుండి కొనుగోలు కే ంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసిన ఐకేపీ, సింగిల్ విండో కే ంద్రాల్లో రైతులకు డబ్బులు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని, రైతులకు డబ్బులు విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్నా డబ్బుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బుద్ధి చెప్పటం ఖాయమన్నారు.

## మృతునికి కుటుంఆనికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు చీటి విద్యాసాగర్‌రావు భార్య విజయ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ఆయన కుటుంబాన్ని జగిత్యాల జిల్లా జడ్పీచైర్మెన్ దావ వసంత, కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్‌రావు సర్పంచ్ గోపు శ్రీను, ఎంపీటీసీ గంగరాజం, సింగిల్ విండో చైర్మెన్ గుండారపు గంగాధర్, మార్కెట్ కమిటీ డైర్కెర్ పబ్బని గంగు, మాజీ ఎంపీపీ నాంపెల్లి లింబాద్రి, నాయకులు మహేష్, దేవదాసు, గంగారెడ్డిలున్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, మానవత, సెక్యులర్‌వాది, సామాజిక సేవకులు ముక్కెర చంద్రశేఖర్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు టీయూడబ్ల్యూజే హెచ్ 143రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాజిద్, ఆకుల మల్లికార్జున్, సలీంఫారుఖీ, అన్వర్, మొబీన్, సతీష్, సలావొద్దీన్, లక్ష్మణ్, ముసావీర్, కిరణ్, రబ్, నజిబుల్లా, ముక్రం, శంకర్, వినోద్, కిరణ్, సుమన్, సంతోష్‌లు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి జన్మదిన వేడుకల్లో అపశృతి

### -కేకు తింటూ ఒకవ్యక్తి అక్కడే మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముంజంపల్లి ఓ ఫంక్షన్ హాల్‌లో వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. డాక్దర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకల్లో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని సంబరాలు నిర్వహించగా అల్గునూర్ గ్రామానికి చెందిన ఆవునూరి మల్లేశం(63))అనే వ్యక్తి వేడుకల్లో పాల్గొన్నాడు. వేడుకల్లో కట్ చేసిన కేక్‌ను మల్లేశం తింటుండగానే ఒక్కసారిగా ఊపిరి ఆగిపోయి మృతి చెందాడు. మల్లేశంకు ఒక్కసారిగా ఊపిరాగిన సమయంలో అదే ఫంక్షన్ హాల్‌లలో ఇద్దరు వైద్యులు ఆయనను రక్షించే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు ఘటన స్థలం చేరుకొని రోధించారు.

# జగిత్యాల వార్త

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మమత మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత అంగన్వాడీ కేంద్రాలలో 2 ప్లస్ 3 ప్లస్ 4 ప్లస్ పిల్లలకు నర్సరీ ఎల్కెజి యూకెజి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాల గురించి పోషకాహారం ఆరోగ్యం రక్తహీనత పైన తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ మమత, పంచాయతీ సెక్రెటరీ ప్రణవి, అంగన్వాడీ టీచర్స్ పద్మ, మమత, ఫీల్డ్ అసిస్టెంట్ జమున, ఆశ వర్కర్ గర్భవతులు బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు జలేంధర్ జన్మదిన వేడుకలు

### ఆశీర్వదించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు, బిఆర్ఎస్ మండల నాయకులు కోమల్ల జలేంధర్ జన్మదిన వేడుకలను శనివారం రోజున కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించగా, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జలేంధర్కు కేక్ తినిపించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు జలేంధర్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



మర్రెల్ల రాము జన్మదినం సందర్భంగా గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో నిరుపేద దలకు, నిరాశ్రయులకు శనివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ష ఫౌండేషన్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు బూడిద హర్ష, గడప శ్రీకాంత్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, అనిల్ తదితరులున్నారు. ఈసందర్భంగా సామాజిక వేత్త మద్దెల దినేష్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పని అన్నారు.

# రైతుల గోడు రాష్ట్ర ప్రభుత్వానికి పట్టదా...?

### -కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా.సాయికుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ధర్నాలు చేస్తున్నా వారి గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు డా. కుందారపు సాయి కుమార్ తెలిపారు. శనివారం మల్లాపూర్ మండలం లోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాటా ్లడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని అమ్ము కోవడానికి రైతులు నానావస్థలు పడుతు న్నారాని దుయ్య బట్టారు. ధాన్యం కొను గోలు కేంద్రాల నిర్వ హకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను నిండా ముంచు తున్నారాని తెలిపారు. తీరా అమ్ము కున్న ధాన్యంకు 45రోజులైన డబ్బులు ఖాతాల్లో జమచే యకపో వడంతో రైతులు రోడ్డె క్కాల్సి న పరిస్థితి నెల కొందని ఇలాంటి



పరిస్థితుల్లో దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేయడం చూస్తే ప్రభుత్వానికి రైతుల బాధలు కనిపించడం లేదా... కనిపించిన పట్టించు కోవడం లేదా... అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతుల బాధలను అర్థం చేసు కుని రైతే రాజు అని చెప్పుకు కాలం వెళ్ళదీస్తున్న సిఎం కెసిఆర్ ధాన్యం డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి సాధ్యమవుతంది

### జిల్ల పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జిల్లా అధికారుల సమన్వయంతో జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం జిల్ల సమీకృత కార్యాలయంలో సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్పర్సన్ మాట్లాడుతూ సుపరిపాలన అంటే అధికారులకు మాత్రమే పరిమితమైన అంశమని కొందరు భావిస్తున్నారని అన్నారు. ధరణి వలన భూసమస్యలు పరిష్కరం జరిగాయిని అన్నారు. జిల్లాలో కోత్త మండలు ఏర్పటు చేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. టిఎస్‌బిపాస్ వల భవన నిర్మాణ అనుమతులు సులభమై తక్షణమే అనుమతులు లభించబడం జరుగుతుందని అన్నారు. అన్ని రంగాలలో సుపారిపాలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు, టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గుడూరి ప్రవిణ్, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, గడ్డం నర్సయ్య, అకునూరి శంకరయ్య, అరడివో శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్ చారి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలన పాలన దినోత్సవం సిగ్గు చేటు

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో ఏం సాధించారని సుపరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నారని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జరుపుకోవడం సిగ్గు చేటని అన్నారు. టిఎల్‌పి ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని మేదరబస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు అల్లెపు తిరుపతి అధ్యక్షతన తెలంగాణ అవినీతి పాలన దినోత్సవం పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు కంటే ఇప్పుడు తెలంగాణలో పూర్తిగా అవినీతి పెరిగిందని అన్నారు. దొరల రాజ్యం వచ్చేసిందని, తెలంగాణ రైతులు రెండు నెలల నుంచి పండించిన వడ్లను అమ్ముకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికీ ప్రజాప్రతినిధులు గానీ, ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నీళ్లు భూస్వాములు, నిధులు పారిశ్రామిక వేత్తలకు, నియామకాలు అగ్రకులాల పిల్లలకు అందుతున్నాయని, పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి అవకాశాలు లేవని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాదాసి సాయి తేజ, అఖిల్ వర్మ, చెరుకు పైడి, జక్కం కవిత, పొన్నం రజిత తదితరులున్నారు.

## మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు తెంపుకొని పరారయ్యేందుకు ప్రయత్నం

### - చైన్ స్నాచర్‌ను పట్టుకున్న స్థానికులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్‌నగర్‌లో శనివారం ఉదయం వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెల తాడు తెంపుకొని ఓ చైన్ స్నాచర్ పరారయ్యేందుకు యత్నించాడు. ఉదయం 6.30గంటల సమయంలో స్థానిక పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై వాకింగ్ చేస్తున్న పెద్దమ్మ నగర్‌కు




చెందిన ఈగ స్పందన మెడలో నుంచి మూడు తులాల బంగారం పుస్తెల తాడును సాగర్ రోడ్డుకు చెందిన సాగిరి భాను ప్రకాష్ అనే చైన్ స్నాచర్ బలవంతంగా తెంపుకొని పారిపోయేందుకు యత్నించాడు. దీంతో అక్కడి స్థానికులు వెంటనే అతన్ని పట్టుకొని పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్ చైన్ స్నాచర్ సాగిరి భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకొని స్పందన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపారు.

## దివ్యాంగులచే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ దివ్యాంగులకు అదనంగా వేయి రూపాయలు పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ శనివారం వీణవంక మండల కేంద్రంలో శ్రీ ఆదర్శ సాయి సేవ వికలాంగుల సంఘం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వికలాంగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య మాట్లాడుతూ.... వికలాంగులు పనులు చేయరాదు అందుకని వారిని దృష్టిలో పెట్టుకుని 4116 లు చేయడం సంతోషకరమన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోనే వికలాంగులకు న్యాయం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వికలాంగులు అంతా కేసీఆర్ కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, రాజమల్లు, శ్రీనివాస్, రాజయ్య, చంద్రమ్మ, రాజిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ధాన్యం కొనుగోలు డబ్బులను వెంటనే రైతులకు చెల్లించాలి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ప్రభుత్వం వెంటనే రైతులకు చెల్లించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మెట్‌పల్లి మండలంలోని వెంపేట గ్రామంలో మైసమ్మ ఆలయం దగ్గర రైతుల పక్షాన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కా ంగ్రెస్ శ్రేణులు మోకాళ్ళపై కూర్చుని దండాలు పెట్టి నిరన వ్యక్తం చేశారు. ఈమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేంధర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి 20నుంచి నెల రోజులు గడుస్తున్నా ఇంత వరకు డబ్బులు చెల్లించక పోవడం చాలా దారుణమని మండిపడ్డారు. రైతులు ఒకవైపు పురుగులమందు డబ్బాలు పట్టుకుని రోడ్డెక్కి నిరసన తెలుపుతుంటే ఒక్క ప్రజాప్రతినిధి స్పందించకపోవడం దారుణమని రైతు ప్రభుత్వం అని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలా రైతులను వంచించడం సరికా దన్నారు. ఒకవైపు ఖరీఫ్ సీజన్ ప్రారంభ మవుతున్న నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక వడ్డీ వ్యాపారస్థుల నుంచి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకునే పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం తీసువచ్చిందని తెలిపారు. అలాగే ఒకేసారి ఒకలక్ష ఋణమాఫీ అమలు చేస్తామని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే రాబోయే ఎన్నికల్లో సిఎం కెసిఆర్‌కు రైతులు తగిన బుద్ది చెబుతారాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కా ంగ్రెస్ అధ్యక్షుడు సురేంధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వెల్మల రాజరెడ్డి, రైతులు, కాంగ్రెస్ నాయకులు రమేష్‌రెడ్డి, పెంటపర్తి శ్రీనివాస్, మహేష్, ఏలేటి తిరుపతి, నరేంధర్‌రెడ్డి, నల్ల శేఖర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఏలేటి అజయ్, శశిధర్, సునీల్, అరుణ్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు

### కేకు కోసీ,సీట్లు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని అల్గూనూర్ ఎనిమిదవ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు మామిడి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగాకరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కవ్వంపల్లి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకుకోసి,సీట్లు పంపిణి చేశారు.అంతకుముందుగా ర్యాలీగా వచ్చిన కవ్వంపల్లికి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం మానకొండూర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన వేడుకల్లో నరేందర్‌రెడ్డి సమక్షంలో అలుగునూర్‌కు చెందిన యువకులు పార్టీలో చేరగా కవ్వంపల్లి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ డీసీసీ కార్యాలయ ఇన్‌చార్జీ గోపు మల్లారెడ్డి,డివిజన్ అద్యక్షులు తమ్మనవేనిరమేష్,సీనియర్ నాయకులు గూడ కనుకయ్య,కంది లక్ష్మీనారాయణ రెడ్డి,బ్లాక్ కాంగ్రెప్ అద్యక్షుడుఎస్.ఎల్ గౌడ్,జిల్లా కార్యాదర్శి మామిడి అనిల్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అద్యక్షుడు చెన్నబోయిన రవి యాదవ్,ఆశిక్ పాషా,అబ్దుల్ సమద్,కొమ్మ శ్రీనివాస్ యాదవ్,రావుల శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి వెంకట రమణారెడ్డి,కుంబాల లింగయ్య,సింగం శ్రీనివాస్,ముంజశ్రీకాంత్,జాప మధుకర్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పీజి సెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన వాగేశ్వరీ విద్యార్థులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:





యంఫార్మాసీ కోర్సులో ప్రవేశం కొరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో తమ కళా శాలకు చెందిన విద్యా ర్థులు ఆర్.హరిక 22 ర్యాంక్, యం వెంకట సాయి లక్ష్మీ తన్మయి292 ర్యాంక్, సీ.హెచ్ చికితా 502ర్యాంక్, సామసుల్తానా 726 ర్యాంక్,కె.శ్రీవిద్య878 ర్యాంక్,జీ.హెచ్ వైశాలి 899 ర్యాంక్,కె.అక్షిత 902 ర్యాంక్,బి.లత 913 ర్యాంక్,ఆఫ్రిన్ బేగం 987 ర్యాంక్‌లు రాష్ట్ర స్థాయిలో సాధించినట్లు కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని రాబోవు పరీక్షలయందు మరింత మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి తమ కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరుతీసుకరావాలని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి,సీ.హెచ్ ప్రకాశ్‌రెడ్డి,వి.వినోద్‌కుమార్,ప్రిన్సిపాల్ యం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రెడ్డి సంఘం అద్వర్యంలో చైర్మన్‌కు ఘన సన్మానం

తిమ్మాపూర్ :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నుస్తులాపూర్ సహకార సంఘం అద్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా గుజ్జుల రవిందర్‌రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో రెడ్డి సంఘం అద్యక్షులు దావు సంపత్ రెడ్డి ,సర్పంచ్ మీసా అంజయ్య,ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి.ప్రధాన కార్యాదర్శి ఎడ్ల భూమిరెడ్డి,కోశాదికారి సంది మోహన్ రెడ్డి,ఉపాద్యక్షులు ,పాలకవర్గం తదితరులు పాల్గోన్నారు.

## లయన్స్‌క్లబ్ రీజియన్ కార్యదర్శిగా రుద్ర రాంప్రసాద్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ సేవా సంస్థ రీజియన్ లెవెల్ కార్యదర్శిగా మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ నియమ కమయ్యాడు. ఇట్టి నియమక ఉత్తర్వు లను లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హను మాడ్ల రాజిరెడ్డి రాంప్రసాద్‌కు శనివారం జారీ చేశారు. ఈ మేరకు రుద్ర రాంప్రసాద్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ పేద ప్రజల సంక్షేమ కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్విరామంగా చేపడుతుందని, క్లబ్ సేవలు విస్తృపరచడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో తనకు ఇట్టి పదవి బాధ్యతలు అప్పగించిన లయన్స్‌క్లబ్ నాయకులకు, క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా రీజినయల్ లెవల్ కార్యదర్శిగా రాంప్రసాద్ నియమకమవ్వడం పట్ల క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్నూరు కాపు పటేల్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా సంజీవ్

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని గోల్ హానుమాన్ ఏరియాలోని మున్నూరు కాపు పటేల్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా సంగు సంజీవ్ శనివారం నియమ కమయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా సుతారి భూమరెడ్డి, బొడ్ల అనిల్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన సంజీవ్ మాట్లాడుతూ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంఘ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే తన నియమకానికి సహకరించిన సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాల కాన్సులేట్లు ఏర్పాటు చేయాలి

### -జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

సౌదీ అరేబియా, కువైట్ దేశాల కాన్సులేట్‌లు(రాయబార కార్యాలయాలు)హైదరాబాద్‌లో ఏర్పాటు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గల్ఫ్ జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ జెఎసి చేపట్టిన గ్రామ సందర్శనలో భాగంగా శనివారం మండలంలోని గోధూర్ గ్రామంలో గల్ఫ్ కార్మికులకు గల్ఫ్ జెఎసి చైర్మెన్ గుగ్గిల్ల రవిగౌడ్ అవగాహన, చైతన్య కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాలను కలిశాడు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నో సం.లుగా ఎదురు చూస్తున్న యూఏఈ కాన్సులేట్ త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు కావడం సంతోషకరమని తెలిపారు. గల్ఫ్ దేశాల నుండి వాపస్ వచ్చిన వారు జీవితంలో స్థిరపడటానికి పునరావాసం, పునరీకరణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ సమితి ఖతార్ నాయకులు బైరి రవి, ఎండి రఫీ, ఎడపల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్, కోటగిరి వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణ విశ్వకర్మ జిల్లా గౌరవాధ్యక్షురాలిగా మనమ్మ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని గుండం పల్లి గ్రామానికి చెందిన సంకోజి మనమ్మను జగిత్యాలజిల్లా గౌరవా ధ్యక్షురాలిగా నియమిస్తూ శనివారం నియమక ఉత్త ర్వులను రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మండ్లుచారి, జిల్లా అధ్యక్షుడు లక్కాకుల సద్గురులు జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన మనమ్మ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు, మండలాధ్యక్షుడికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు రాజేంధర్ ధర్మారం, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## మిచ్చమ్మ ట్రస్ట్ విద్యార్థుల మధ్య పుట్టిరోజు వేడుకలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మిచ్చమ్మ ట్రస్ట్‌లో ట్రస్ట్ విద్యార్థుల మధ్య నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన రమేష్‌గౌడ్-జయశ్రీ దంపతులు తమ కుమారుడు రతన్‌గౌడ్ పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రతన్‌గౌడ్ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశాడు. అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జి రాజేష్, పురుషోత్తం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలోని సిఎం కెసిఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి మాజీ ఎంపిటిసి పుల్ల జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో వికలాంగులు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈమేరకు వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పెద్ద మనుసుతో వికలాంగుల బాధలను అర్థం చేసుకుని పెన్షన్ రూ.3016 నుండి రూ.4016 పెంచి అండగా నిలవడం హర్షణీయమని, సిఎం కెసిఆర్‌కు ఎంతో ఋణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపాల్‌రెడ్డి, భాగ్య, కవిత, రాజేష్, వెంకట్, కిష్టయ్య, భూమయ్య, రాజరెడ్డి, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**బీజేపీ రాష్ట్ర నాయకురాలు జయశ్రీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తు పార్టీ మరింత బలోపేతం చేయాలని సంయుక్త మోర్చా నాయకులు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకురాలు జయశ్రీ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా సంయుక్త మోర్చా నాయకులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు కేంద్రంలో బిజెపి పాలనలో దేశంలోని ప్రజలందరికి ప్రవేశ పెట్టిన పథకాలను బిజెపి మోర్చాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఆత్మ నిర్భర్ లో భాగంగా మన దేశంలోనే వస్తువులను తయారు చేసే విధంగా ప్రోత్సహం అందించడం జరిగిందన్నారు. రక్షణ విభాగంలో 90శాతం వస్తువులను దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. ఆత్మనిర్భర్‌లో భాగంగా 46శాతం వస్తువులను తయారు చేసుకోవడం జరిగిందన్నారు. సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వస్, సబ్‌కా ప్రయాస్ వంటి నినాదంతో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. జి 20 దేశాలకు అధినేతగా ప్రధాని మోడి అవకాశం వచ్చిందని అన్నారు. సిరిసిల్ల ఉన్నటువంటి టెక్స్‌టైల్స్ పార్కు ఎలాంటి అభివృద్ధి చేయాలేదని అన్నారు. టెక్స్‌టైల్స్ పార్కును అంతర్జాతీయ గుర్తింపు తీసుకవచ్చి అర్డులు తీసుకరాలేదని అన్నారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధి రాష్ట్ర నిదులతో అభివృద్ధి జరగలేదని అన్నారు. కేంద్ర నిదులతో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ ఉత్సవాలు ఎ అభివృద్ధి జరిగిందని వేడుకలను నిర్వహించుకుంటున్నారని అన్నారు. రైతుల వద్ద కొనగోలు చేయనందుక అని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడక పోవడం, మహిళలకు రక్షణ కల్పించనందుకు వేడుకోలు చేసుకోవడం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు లగిశెట్టి శ్రీనివాస్, ఆడెపు రవీందర్, రెడ్డబోయిన గోపి, గౌడ వాసు, రాజిరెడ్డి, విష్ణు, కౌన్సిలర్ భాస్కర్, బర్కం లక్ష్మీ, మహిళ మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తాం

**- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత లక్ష్మీనరసింహారావు**

చందుర్తి, ప్రభాతవార్త :



ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని, అందుకు తమ ఆసుపత్రి సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ సేవా దృక్పథంతో గత 20 సంవత్సరాలుగా ఎన్నో వేల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భసంచిలో గడ్డలు ఇలా ఎన్నో రకాలైన రుగ్మతలకు తాము సేవలు అందించామని తెలిపారు. మనిషి జీవితకాలం ఆనందంగా ఉండాలంటే అన్నింటికంటే ముఖ్యమైనది ఆరోగ్యమని అందుకే ప్రతి సామాన్యుని చెంతకే వెళ్లి ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. లింగంపేట గ్రామంలో 17 బీపీ, 8 డయాబెటిస్ రుగ్మతలు కలిగిన వ్యక్తులను కొత్తగా గుర్తించామని తెలిపారు. ప్రతిఒక వ్యక్తి ప్రతి సంవత్సరానికి ఒకసారి రక్త, మూత్ర పరీక్షలు చేసుకోవాలని దానివలన ఏమైనా ఆరోగ్య సమస్యలకు మొదట్లోనే చికిత్స అందించినట్లయితే శాశ్వత పరిష్కారం ఉండి జీవితతాంతం ఆరోగ్యంగా గడపవచ్చని అన్నారు. తాము చేస్తున్న సేవలను రాజకీయ కోణంలో చూడవద్దని కేవలం సామాజిక సేవా దృక్పథంతోనే చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే స్వచ్ఛంద సంస్థల లక్ష్యమని, ప్రజలు స్వచ్ఛంద సంస్థల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేయడం తనకు ఆ దేవుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్నవంటి వారికి ఉచిత ఆపరేషన్లు, మందులు అందించి తమ సొంత ఖర్చుతో ఇంటి దగ్గర దింపుతామని తెలిపారు. ప్రతిఒక్కరికి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే దాదాపు 30 కోట్ల రూపాయలు వెచ్చించి తమ ఆసుపత్రిలో అధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల లక్ష్మీ, ఉపసర్పంచ్ ముకుందరావు, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్‌రావు, వైస్ ఎంపీపీ అబ్రహం, ననుగుల ప్యాక్స్ చైర్మన్ కిషన్‌రావు, ప్యాక్స్ డైరెక్టర్ కేసిరెడ్డి నర్సారెడ్డి, రుద్రంగి మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, చార్వాక ఫౌండేషన్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్, ఎల్లయ్య, గోపాల్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పేద ప్రజల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటులో భాగంగా కొత్తగా ఏర్పాటైన తంగళపల్లి మండలం మంత్రి కేటిఆర్ చొరవతో అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, జిల్లాలు ఏర్పాటైన తర్వాత పరిపాలన చాలా సులభతరమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, తహసీల్దార్ సదానందం, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఫింఛన్ పెంపు ప్రకటనపై హర్షం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు శనివారం దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్‌లో రూ.వెయ్యి పెంచుతూ ప్రకటన చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు రుణపడి ఉంటామని దివ్యాంగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు గొడిసెల రామకిష్టయ్య, గాదగోని మొండయ్య, పెద్ది శంకరయ్య, శ్రీనివాస్, మసూరి కుంటయ్య, బండి సత్తయ్య, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, ఆసాని ప్రతాప్‌రెడ్డి, గుర్రం కిషన్‌గౌడ్, రాగిపెల్లి కిష్టారెడ్డి, కదారి శ్రీను, లింగంపెల్లి రాజు, పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా దుబ్బాక రమేష్

సిరిసిల్ల టౌన్, జూన్ 10, ప్రభాతవార్త :



తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులుగా దుబ్బాక రమేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ దుబ్బాక రమేష్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు నియమాక పత్రాన్ని హైదరాబాద్‌లో శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని రమేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా అక్కరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ రజక సంఘాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి రమేష్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని శ్రీనివాస్ కోరారు. తన నియమాకానికి సహరించిన రజక సంఘం రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, రాష్ట్ర, జిల్లా నాయకులకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీతో రాజమార్గం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కక్షి దారులు కేసులను రాజీ చేసుకునే వారికి లోక్ అదలత్‌లో అవకాశం ఉంటుందని జిల్లా జడ్జి ప్రేమలత అన్నారు. శనివారం కోర్టు అవరణలో జాతీయ లోక్ అదలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ చిన్న తగదాలతో సమయన్ని వృద చేసుకోకుండా రాజీయే రాజమార్గం అన్నారు. బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ ప్రభుత్వ సంస్థల బకాయిలను సెటిల్మెంట్ చేయడం జరిగిందన్నారు. చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ్య, జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, చింతోజు భాస్కర్, లక్ష్మణ్, అనిల్ కుమార్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**- చందుర్తిలో పోలీసుల ర్యాలీ**

చందుర్తి, ప్రభాతవార్త :



వాహనాలు నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం చందుర్తి మండల కేంద్రంలో హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు తలకు ప్రమాదం సంభవించకుండా తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ పాలన

- వంద కోట్లతో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధి - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని మున్సిపాలిటిలో సుపరిపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చొప్పదండి పట్టణానికి వందకోట్ల నిధులను తెచ్చి అభివృద్ధి చేశానని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు అవుతున్నాయని అన్నారు. 65 ఏళ్ల పాలించిన పాలకులు ఏమి అభివృద్ధి చేయాలేదని 9 ఎండ్లల్లో కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. నాడు సాగునీరు త్రాగునీరు లేక ఇబ్బందులు ఉన్నాయని, నేడు చొప్పదండి నియోజక వర్గం కొనసీమాల విరజిల్లుతుందని అన్నారు. ఆగస్టు 15 వరకు చొప్పదండిలోని సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మున్సిపల్‌కౌన్సిలర్ మాదూరి శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, నలుమాచు జ్యోతి, పెరుమండ్ల మానస, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డిని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కౌన్సిల్ పట్టణ కన్వీనర్ మాదూరి శ్రీనివాస్ ను కూడా చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఘనంగా సన్మానించారు.



## మంత్రి కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్న బీఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు

- నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమనేత బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం హైదరాబాదులో మంత్రి కేటిఆర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావులను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజుకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- సివిల్ పనులపై అధికారులతో జిఎం సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ అధికారులకు సూచించారు. జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం సివిల్ పనులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఓసిపి 3 విస్తరణలో భాగంగా బేస్ వర్క్‌షాప్‌ను కృషి భవన్ వద్దకు తరలించిన సంగతి విధితమేనని, బేస్ వర్క్‌షాప్‌లో ఉన్న అన్ని సెక్షన్‌లను, షెడ్‌ల నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయని, వాటి సమాచారాన్ని సివిల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనుల విషయాలను, పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. కృషి భవన్ వద్ద యంత్రాల మరమ్మత్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్మాణం పనులు సజావుగా సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సివిల్ విభాగం అధికారులకు తగు సూచనలు చేశారు. అలాగే ఉద్యోగులకు సంబంధించిన రెస్ట్ షెల్టర్స్, వెహికిల్ పార్కింగ్ సెడ్స్ త్వరితగతిన పూర్తి చేయాలని జిఎం అన్నారు. ఈ సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం స్టోర్స్ సుజాన్ మెహ్రా, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, బేస్ వర్క్‌షాప్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణ, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, జెఇ సివిల్ రాధాక్రిష్ణ తదితరులున్నారు.




## రాజన్న సేవలో జబర్దస్త్ ఫేమ్ కార్తీక్




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని జబర్దస్త్ ఫేమ్ కార్తీక్ శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# కరీంనగర్ డెయిరీ కొత్త ప్యాకేజీలలో విటమిన్ : ఏ,డీ విడుదల

- విడుదల చేసిన కరీంనగర్ డెయిలీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు

**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ డెయిరీ కొత్త ప్యాకేజీలలో విటమిన్ -ఏ,డీతో కూడిన ఫోర్టిఫైడ్ పాలను విడుదల చేసిందని కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జూన్ 10,2023 కరీంనగర్ డెయిరీలో ఆదివారం నుండి కొత్త ప్యాకేజీలలో విటమిన్ -ఏ,డీతో కూడిన ఫోర్టిఫైడ్ పాలను మార్కెట్‌లోకి విడుదల చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ప్రమాణాల ప్రకారం కరీంనగర్ డెయిరీ దాని అన్నిపాల రకాలను విటమిన్ -ఏ,డీతో బలపరిచిందని, ఇది సూక్ష్మ పోషకాలను పొందడానికి అద్భుతమైన మార్గం, పోషకాహార అవసరాలను తీర్చడానికి గొప్ప మార్గమని, అన్ని వయసుల సమూహాలు, రైతులు నుండి కొనుగోలు చేసిన 24 గంటల్లోనే తాజా పాలను వినియోగదారులకు సరఫరా చేసే ఏకైక డెయిరీ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ డెయిరీ మాత్రమేనని అన్నారు. కొత్త ప్యాకేజీలలో వచ్చే పాల ప్యాకెట్‌లో టోన్డ్‌మిల్క్, ప్యూర్ మిల్క్, గోల్డ్ మిల్క్, టీ-స్పెషల్, 200 ఎం.ఎల్, 500 ఎంఎల్, 1000 ఎంఎల్ లూస్ మిల్క్ క్యాన్‌లు వంటి వివిధ పరిమాణాలు ఉంటాయని వివరించారు. ముందుగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీ.హెచ్.రాజేశ్వరరావు 6 శాతం కొవ్వు, 9 శాతం ఎస్ఎన్ఎఫ్ (పాశ్చరైజ్ మరియు హోమోజెనైజ్), 4.5 శాతం కొవ్వు, 9 శాతం ఎస్ఎన్ఎఫ్ కలిగి ఉన్న స్పెషల్ (ఎస్‌టీఎం)తో కూడిన చిక్కటిపాలు అనే రెండు కొత్త రకాల పాలను కూడా విడుదల చేశారు. స్వచ్ఛత పరిమాణానికి పేరుగాంచిన కరీంనగర్ డెయిరీ ఉత్పత్తులను తాజాగా బలవర్ధక పాలను అందజేస్తున్నారని, వాటిని వినియోగదారులు ఆదరించాలని ఈ సందర్భంగా చైర్మన్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ డెయిరీ అమ్మకాలు, కొనుగోళ్ళలో నెంబర్ -1గా నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలోని 1230 గ్రామాల నుండి లక్ష మంది రైతుల నుండి పాలను సేకరించి 24 గంటల్లో వినియోగ అందజేస్తామని తెలిపారు. కొత్తగా ప్యాక్ చేసిన పాలను వివిధ రకాలుగా కొనుగోలు చేయడం ద్వారా రాష్ట్రంలోని పాల ఉత్పత్తి చేసే రైతులను వినియోగదారులు ప్రోత్సహిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ డెయిరీ రాష్ట్రంలో మొత్తం 75 డెయిరీ పార్లర్‌లను ప్రారంభించిదని, అన్ని పాలు, పాల ఉత్పత్తులను వినియోగదారుల ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల తాము ఐస్‌క్రీం, బ్రెడ్, చిక్కీస్, మిల్క్‌రస్క్, బిస్కెట్లను కూడా విడుదల చేశామని, వాటిని డిపార్టుమెంట్ డెయిరీ పార్లర్‌లలో అందుబాటులో ఉంచామని తెలిపారు.



## మత్తునిచ్చే మాదకద్రవ్యాలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్

**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదవద్రవ్యాల వినియోగంపై ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో కళాశాలలు, వైద్య కళాశాలల వద్ద డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, కోడైన్ ఫాస్పెట్ సిరప్, ఆల్ప్రాజోలం ట్యాబ్లెట్, ట్రామడోల్, ఫెంటానిల్, మార్ఫిన్ వంటి ట్యాబ్లెట్స్, సిరప్, ఇంజెక్షన్‌లను మోతాదుకు మించి తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని మెడికల్ షాపులు, స్టాకిస్టులపై నిఘా పెంచాలని, ఎప్పటికప్పుడు తనిఖీలునిర్వహించాలని, అదేవిధంగా వీటిని వాడటం వలన కలిగే అనారోగ్య సమస్యల గురించి ప్రజలకు అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీసుకమీషనర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ .. వ్యాధి నిరోధక డ్రగ్స్‌ను డాక్టర్‌ల సూచనల మేరకు మాత్రమే వినియోగించాలని, వాటిని పరిమితికి మించి విడినట్లయితే కలిగే నష్టాలను ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, జిల్లాలో మాదక ద్రవ్యాలు లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనిపై ఎక్సైజ్, డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ ఆనంద్‌కుమార్, డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్తీక్, స్టార్ స్పోర్ట్స్ ఏసీపీ విజయ్‌కుమార్, ఎస్పీ సీఐలు వెంకటేశ్వర్లు, సృజన్‌రావు, వెంకట్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## పురమల్ల శ్రీనివాస్‌కు పరామర్శ

- పరామర్శించిన రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త: బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్ తల్లి పురమల్ల మల్లమ్మ ఇటీవల మరణించడంతో బొమ్మకల్‌లోని వారి స్వగృహంలో పురమల్ల శ్రీనివాస్‌ను శనివారం రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, నాయకులు సాదావేణి శ్రీనివాస్, గుంజపడుగు హరిప్రసాద్, దండబోయిన రాము, శ్రీరాముల శ్రీకాంత్ తదితరులు పరామర్శించి మల్లమ్మ చిత్రపటానికి పూలు చల్లి వారి పవిత్ర ఆత్మకు శాంతి కాలగలని కోరుతూ శ్రీనివాస్‌కు మనోధైర్యం ఇవ్వడం జరిగింది.



# గుట్టను తవ్వుతున్న కాంట్రాక్టర్

- రోడ్డు నిర్మాణానికి అక్రమంగా తరలిస్తున్న మట్టి
- ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలింపు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు,పోలీసులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** తట్టెడు మట్టిని గుట్ట నుంచి తీస్తేనే అధికారులు హంగామా చేసేవాళ్లు. అలాంటిది ఏకంగా టిప్పర్లు, ఎక్స్‌కలేటర్ సాయంతో నిత్యం పదుల సంఖ్యలో రెవెన్యూ గుట్ట ప్రాంతంలో ఉన్న మట్టి తరలిస్తూ, కాంట్రాక్టర్ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రామానికి చిన్న శివాలయం నిర్మిస్తానని హామీ ఇచ్చిన కాంట్రాక్టర్ లక్షల విలువైనా మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు నిర్మాణానికి తరలిస్తున్నాడు.ఇదంతా అధికారలుకు తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామ శివారులోని నాగారంకు వెళ్లె ప్రధాన రహదారి పక్కన ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న గుట్ట ప్రాంతం నుంచి నిత్యం పదుల సంఖ్యలో మట్టిని టిప్పర్ల సహాయంతో రోడ్డు నిర్మాణానికి తరలిస్తున్నారు. నాగారం గ్రామ శివారు కనగర్తికి వెళ్లే రహదారి నుంచి రామన్నపేట మీదుగా వేములవాడ ఆగ్రహారం వరకు ఎంపీ నిధులతో తారు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కాగా రెండేళ్ల క్రితం ప్రారంభమైనా రోడ్డు నిర్మాణం మధ్యలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగాలేదు. దీంతో పక్షం రోజులుగా జరుగుతున్న పనులకు మట్టి అవసరం ఉండగా, రామన్నపేట శివారులో ఉన్న గుట్ట ప్రాంతం నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నాడు. కాగా ఎలాంటి అనుమతులు లేకుండా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం

- రాష్ట్రంలో తాగునీటికి డోకా లేదు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాలను జిల్లాగా చేసి ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని,జగిత్యాలను జిల్లాగా,జగిత్యాల రూరల్,బీర్‌పూర్‌లను నూతన మండలాలు ఏర్పాటు చేసి,రాయికల్ మున్సిపాలిటీగా చేసి,నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజల కలను సాకారం చేసిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.గతంలో ఏ ఒక్క నాయకుడు ప్రజలకు పరిపాలన సౌకర్యాలు కల్పించాలని ఆలోచన చేయలేదని పదవులు అనుభవించి పబ్బం గడిపారని ఎద్దేవా చేశారు.గతంలో జిల్లా స్థాయి అధికారులు కలవాలంటే కరీంనగర్ వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేశారు.గతంలో కాడ బిల్డింగు జగిత్యాలలో ఉండేదని నీటిపారుదల శాఖ సీఈ ఎస్ఈ కార్యాలయాలు ఇక్కడ ఉండేవని నేడు ఆ పరిస్థితి లేదని మళ్లీ ప్రారంభించుకోబోతున్నామని అన్నారు.నేడు పొలాల్లో పంట నీరు ఉంటే ప్రతిపక్ష నాయకుల్లో కంటనీరు ఉందని ముఖ్యమంత్రి ప్రజా ఉపయోగ కార్యక్రమాల వల్ల వారికి నిద్ర పట్టడం లేదని అన్నారు.నూతన మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేసి రెవెన్యూ విభాగం,పోలీస్ విభాగం,ఇతర విభాగాలను ఏర్పాటు చేసి మండల పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన గొప్ప వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు చేసి రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.నూతన మండలాల్లో నూతన భవనాలు నిర్మాణంలో కొంత ఆలస్యమైన పరిపాలన మాత్రం ఆలస్యం లేదని అన్నారు.బీర్‌పూర్ మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా మంజూరు అయిందని 108 అంబులెన్స్ కూడా మంజూరు అయిందని ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అని అన్నారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు,అధికారులకు మంచి గౌరవం దక్కిందని అనేక పథకాలు రూపొందించి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషదాయకరమని అన్నారు.సుపరిపాలన సందర్భంగా రాష్ట్రంలో జరిగిన పరిపాలన విధానాన్ని ప్రజలకు తెలియజేయడానికి దశాబ్ది వేడుకల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రైతు కేంద్రంగా పరిపాలన సాగిస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేశారని వ్యవసాయం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆలోచన చేశారని అన్నారు.గతంలో గ్రామాల నుండి వలసలు ఆత్మహత్యలు ఉండేవని నేడు పట్టణాల్లో నుండి ప్రజలు గ్రామాలకు తిరిగి వస్తున్నారని ఉపాధి అవకాశాలు మెరుగు అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమలంలో ఎంపిపి రాజేంద్రప్రసాద్, జిల్లా, మండల రైతు బంధు సమితి సభ్యులు బాల ముకుందం,నక్కల రవీంధర్‌రెడ్డి,ఎమ్మార్వో నవీన్,ఎంపిడివో రాజేశ్వరి,ఎమ్ఈవో గాయత్రి, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజామార్గం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాజీ మార్గమే రాజామార్గమని ఆరవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాస రావు అన్నారు. గోదావరిఖనిలోని అదనపు జిల్లా, కార్మిక న్యాయస్థానంలో మొదటి, రెండవ అదనపు జూనియర్ సివిల్ కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం శనివారం జరిగింది. అదనపు జిల్లా, కార్మిక న్యాయస్థానంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాస రావు, మొదటి, రెండవ అదనపు జూనియర్ సివిల్ కోర్టులలో జడ్జిలు దుర్గం గణేష్, దురువ వెంకటేష్‌లో మొత్తం 12 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆరవ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కక్షిదారులు కుట్రలు, కుతంత్రాలు, గొడవలకు పోకుండా రాజీ మార్గంలో కలిసి ఉండాలని, అదే అందరికీ మంచిదని అన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్లు నడిపల్లి కిషన్ రావు, సిరిగ సంజయ్ కుమార్, ఎరుకల ప్రదీప్ కుమార్, పులిపాక ప్రవీణ్ కుమార్, ఇరుగురాల్ల సంతోష్, బార్ అసోసియేషన్ మేడ చక్రపాణి, బోడ సమ్మయ్య, ఎండి.ఉమర్, శైలజ, పెట్టేం శ్రీనివాస్, పూర్మ శ్రీనివాస్, గోషిక ప్రకాష్, సానం మురళీ, అనురాధ, శ్రీలత, అంజలి, కోర్డు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఈటెలను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలి

- దేవాలయంలో పూజలు చేసిన భారత సురక్షా సమితి సభ్యులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిజెపి సీనియర్ నాయకులు,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బిజెపి జాతీయ నాయకత్వం ప్రకటించాలని,అలాగే బిజెపి జాతీయ నాయకురాలు డికె అరుణను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలుగా ప్రకటించాలని కోరుతూ వీరికి భగవంతుని ఆశీర్వాదాలు ఉండాలని భారత సురక్ష సమితి సభ్యులు శనివారం జగిత్యాల మార్కాండేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలనను అంతమొందించి,బిజెపిని అధికారంలోకి తీసుకువచ్చే సత్తా ఈటెల రాజేంధర్,డికె అరుణలకు ఉన్నాయని అధిష్టానం వీరి నియామకాన్ని వెంటనే చేపట్టాలని కోరారు.భగవంతుని ఆశీస్సులతో ఈటెల రాజేంధర్ ఉన్నత పదవిని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, వేముల పోచమల్లు, బొండుకురి శ్రీనివాస్, నరేందుల శ్రీనివాస్, వనమల సత్యనారాయణ, మహేష్, సంపత్‌రావు, కోలుగురి ప్రసాద్‌రావు, కొత్తకొండ బాలన్న, శిలా గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కేసీఆర్

- ప్రైవేటీకరణను అడ్డుకుంటాం... సింగరేణి సంస్థ ముందుకు సాగుతుంది
- జిడికె 1వ గనిలో దశాబ్ది ప్రగతి యాత్ర - పాల్గొన్న ఎమ్మెల్యే, టిబిజికెఎస్ అధ్యక్షులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల హక్కయిన వారసత్వపు ఉద్యోగాలను పునరుద్ధరించి కార్మికుల జీవితాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ వెలుగులు నింపారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాల్లో భాగంలో చేపట్టిన ప్రగతి యాత్ర శనివారం ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిపై ఎమ్మెల్యే చందర్ నిర్వహించిన సభలో టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గని కార్మికులను వారు ఆప్యాయతగా పలకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో సింగరేణి కార్మికులు భాగస్వామ్యులు కావడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. 1996లో టిడియి హయాంలో వారసత్వపు హక్కు కొల్పోయామని, పునర్ధురించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవిస్తే తమతో వీలు కాదంటూ చేతులెత్తేసారని వారు తెలిపారు. 2001లో బిఆర్ఎస్ పార్టీని స్థాపించి, అవిరామ ఉద్యమాలతో, పోరాటాలతో, ఆత్మ బలిదానాలతో, సకల జనుల సహకారంతో సాధించుకున్నామని అన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షమ్రంలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాగా కార్మికుల లాభాల వాటా శాతంను 31గా ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందని అన్నార. సమావేశంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సుంకరి నారాయణ, జాహెద్ పాషా, వడ్డెపల్లి శంకర్, పుట్ట రమేష్, తూట శేషగిరి, వెంకటి, బాలయ్య, మండ రమేష్, కుల్ల వెంకటేశ్వర్లు, శ్రావణ్, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ కొమ్ము వేణుగోపాల్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.



# తెలంగాణ రన్‌ను విజయవంతం చేయండి

## - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పోలీస్, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనుందని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 5.30గంటకు గోదావరిఖనిలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ రన్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ రన్ గాంధీ చౌరస్తా వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొనదలచిన వారు గోదావరిఖని టూటౌన్, కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లలో రిజిస్టర్ చేసుకోవాలని సిఐ తెలిపారు. రన్‌లో పాల్గొనే వారు ఖచ్చితంగా షూస్ ధరించాలని, ఉదయం 5.30గంటలకు ముందుగానే రన్ ప్రారంభ స్థలి అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రన్‌లో మొదటగా 2కె రన్ చేరుకున్న పది మందికి బహుమతి, ప్రోత్సాహకాలు కూడా ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా పోషమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని లింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఎంపిటిసీ సభ్యులు పూసాల శోభ తిరుపతి, బతికపల్లి సర్పంచ్ శోభరాణి, మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, మాజీ మార్కెట్‌కమిటటి చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నాయకులు విజయ భాస్కర్, తోట మల్లేశం, మద్దెల సుధీర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

పెగడపల్లి - ప్రభాతవార్త :

వికలాంగులకు వెయ్యి రూపాయాలు ఫింఛను డబ్బులు పెంచుతామని



సీఎం ప్రకటించినందును శనివారం పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో వికలాంగులు, బిఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, జానీ పాష, మడిగల తిరుపతి, బోగ లక్ష్మీ నారయణ, వికలింగుల నాయకులు గొల్లపెల్లి శ్రీధర్, సురేష్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త మల్లేష్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి వార్త దినపత్రిక జర్నలిస్టు ఆరెల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింద చంద్రమౌళి, నారాయణదాసు అశోక్, కోశాధికారి బెజ్జంకి నరేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కళవేన రాజేందర్, సాబీర్ పాషా, కొలిపాక కృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మల్లేష్ మిత్రులు తుంగ రాజ్‌కుమార్, సంకె రాంమూర్తి, మిదుదుల రాజు యాదవ్, ఉప్పులేటి అర్జున్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం



రామడుగు ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సభలో దివ్యాంగులకు 1000 రూపాయల పెన్షన్ పెంచిన సందర్బంగా మండల కేంద్రంలో దివ్యాంగులు ఆద్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్, కేటిఆర్, వినోద్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటాలకు పాలాబిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఆసరానిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల అద్యక్షులు చిమ్మల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, బత్తిని అంజయ్య, పొన్నం సంతోష్, చేని రాజు, మొగిలి కుమార్, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ వికలాంగుల పెన్షన్ రూ. 3016 నుండి రూ. 4016 పెంచిన సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో వికలాంగులు సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులు జాబితాలో పద్మశాలీలను చేర్చాలి



చొప్పదండి ప్రభాతవార్త:

పద్మశాలీలను కులవృత్తుల జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు పద్మశాలి జాగృతి సమితి అద్యక్షులు కొండ గంగయ్య ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేస్తూ పద్మశాలీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బిసి కులవృత్తుల జాబితాలో చేనేత లేకపోవడం బాదకరమని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. చేనేత కులంలో అనేకమంది వృత్తిపై ఆదారపడి బ్రతికేవారు ఉన్నారని వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని అన్నారు. ప్రభుత్వం బిసిలకు అందించే లక్ష రూపాయలను చేనేత కుటుంబాలకు కూడా అందించాలని కోరారు.

## సాంబయ్యపల్లిలో సుపరిపాలన దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంబయ్యపల్లిలోని సుపరిపాలన దినోత్సవాన్ని నూతనంగా ఏర్పాడ్డ గ్రామ పంచాయితి ఆవరణలో ఏర్పాటు చేశారు. ఎంపిపి చిలుక రవీందర్ డిఆర్‌డిఏ పిడి శ్రీలత ముఖ్య అథితులుగా హాజరై మాట్లాడారు. పల్లె ప్రగతి వల్ల గ్రామాలలో అభివృద్ధి చెందిందని హరితహారం, వైకుంఠదామాలు, త్రాగునీరు, పారిశుద్యం, పచ్చదనం, నర్సరీలు, చెత్త సేకరణ, తదితర కార్యక్రమాలు, చెపట్టడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాజగోపాల్, ఉపసర్పంచ్ కల్వ రమ్యశ్రీ అనిల్, ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్, వార్డు సభ్యులు రాజు, మల్లేశ్వరరావు, మౌనిక, అశోక్, పంచాయితి కార్యదర్శి అక్షిత, తదితరులు పాల్గోన్నారు.

## మండలంగా ప్రకటించాలంటూ కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



గంగాధర ప్రభాతవార్త:

గర్శకుర్తి గ్రామం మండల కేంద్రం ఏర్పాటు చేయాలంటూ వివిధ సంఘాల ఆద్వర్యంలో నిరాహార దీక్షలు శనివారంతో 42వ రోజుకు చేరుకున్నాయి. మండల ఏర్పాటు చేస్తామని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని వెంటనే ప్రకటించాలని ప్రజల నుండి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దశల వారిగా అన్ని వర్గాల ప్రజలు మండల కేంద్రం కోరుతునానరు. నిరాహార దీక్షలో పాల్గోంటున్నారు. అన్న వర్గాల మద్దతు కోరుతున్నారు.

## అబ్దుల్లా కుటుంబానికి పరామర్శ

రామడుగు ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న ఎండి అబ్దుల్లా గుండెపోటుతో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తునే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు అబ్దుల్లా కుటుంబ సభ్యులను శనివారం మండల ప్రజా ప్రతినిధులు కరీంనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మెన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలిగేటి లక్ష్మణ్, ఎంపిడిఒ భాస్కర్ రావు, ఎంపిటిసిలు, ఆపీస్ సిబ్బంది పాల్గోన్నారు.



# కెసిఆర్ తప్పా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి సింగరేణి డబ్బును వాడుకోలేదు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాను ద్వైపాక్షిక సంఘమే అగ్రిమెంట్ చేసింది
- వారసత్వ ఉద్యోగాలు కెసిఆర్‌తోనే రాలేదు
- కెసిఆర్ రాక ముందు 60వేల కార్మికుల సంఖ్య 43వేలకు తగ్గింది
- అబద్ధాలు, అసత్యపు ప్రకటనపై మండిపడ్డ ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి డబ్బును వాడుకోలేదని, అది కేవలం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే సింగరేణి డబ్బులను వాడుకుంటున్నారని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, వేజ్‌బోర్డు పర్మినెంట్ సభ్యుడు బి.జనక్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన బహిరంగ సభలో బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తావన తీసుకు వచ్చి అనేక అబద్ధపు, అసత్యపు వ్యాఖ్యలు చేశారని జనక్ ప్రసాద్ ఆక్షేపించారు. ఈ మేరకు శనివారం నాడు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరుగక ముందు కెసిఆర్ ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు నిర్వహించక ముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అనేక మంది ముఖ్యమంత్రులు పరిపాలన బాధ్యతలు నిర్వహించి సింగరేణి సంస్థ పురోభివృద్ధికే పాటు పడ్డారని, అలాగే తెలుగు దేశం హయాంలో కొనసాగిన ముఖ్యమంత్రులు కూడా సింగరేణి సొమ్మును ఏ రోజు వాడుకోలేదని ఆయన తేల్చి చెప్పారు. సింగరేణి సంస్థకు 2014 కంటే ముందు బ్యాంక్ బ్యాలెన్స్‌లు నిల్వ డబ్బు ఉండేదని, ఈ రోజు ఆ నిలువ తరిగిపోయి బకాయిలు ఎందుకు ఏర్పడ్డాయో ముఖ్యమంత్రి కెసిఆర్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సింగరేణి సంస్థ మొదలు నిజాం ఆధీనంలో ఉండేదని, ఆ తరువాత డక్కన్ సంస్థ నిర్వహించిందని, డక్కన్ సంస్థ కన్‌స్ట్రక్షన్స్ లాంటి రంగంలో ఉండటంతో సింగరేణి బొగ్గు గనుల సంస్థను పూర్తిగా పరిశ్రమ కింద తీసుకొని ద్వైపాక్షిక సంఘం 1926లో ఒక కీలక నిర్ణయం చేసిందని ఆయన తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల పరిశ్రమలో బొగ్గు కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన బాధ్యతలు నిర్వహించాలని, సింగరేణి సంస్థ పరిపాలన సౌకర్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు ఉండాలని వారు నిర్ణయించారని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన నిర్వహణ కోసం వాటాను పెంచుతూ 51శాతం చేసి, కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటాను నిర్ణయించిందని ఆయన తెలిపారు. కెసిఆర్ చెప్పినట్లు ఏ కాంగ్రెస్ పార్టీ సింగరేణిని దివాలా తీసి కేంద్రానికి వాటా ఇవ్వలేదని జనక్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం రాకపోతే వారసత్వ ఉద్యోగాలు రాలేదని, అంతకు ముందు దశాబ్దాల కాలం నుంచి వారసత్వ ఉద్యోగాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. 2014కు ముందు సింగరేణి సంస్థలో 60వేల మంది కార్మికులన్న సంఖ్య నేడు 43వేలకు ఎలా దిగిందో చెప్పాలని ఆయన సిఎం కెసిఆర్‌ను ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థకు చెందిన నాలుగు బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేశారని ఆయన అన్నారు. ఈ నాలుగింటిలో ఇందారం ఓపెన్ కాస్ట్, కోయగూడెం ఓపెన్ కాస్ట్, కాకతీయ ఖని, సత్తుపల్లిలోని ఓపెన్ కాస్టు గనులను ప్రైవేట్ పరం చేసింది వాస్తవమని ఆయన తెలిపారు. భారత పార్లమెంట్‌లో 2015వ సంవత్సరంలో ఎంఎండిఆర్ యాక్ట్ ద్వారా కొత్త చట్టాన్ని రూపొందిస్తే ఆ చట్టానికి 13 మంది ఎంపీలున్న బిఆర్ఎస్-టిఆర్ఎస్ పార్టీ నవ్వుతూ చప్పట్లు కొట్టింది వాస్తవమని ఆయన తెలిపారు. ఆ పార్లమెంట్ సభలో అప్పటి బిఆర్ఎస్-టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కల్వకుంట్ల కవిత, వినోద్ కుమార్, బాల్క సుమన్ లాంటి ప్రముఖ ఎంపీలున్నారని ఆయన తెలిపారు. 2015లో బిజెపితో అంటకాగి, గనుల ప్రైవేటీకరణ చట్టానికి చప్పట్లు కొట్టి ఇప్పుడు వ్యతిరేకించడం ఏమిటని ఆయన విమర్శించారు. వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి సింగరేణి సిఅండ్ఎండి నర్సింగ రావుచే జైపూర్ పవర్ ప్లాంట్‌ను శిలాఫలం వేసి ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ అభివృద్ధి చేస్తూ పోతే, ఈ రోజు వచ్చిన కెసిఆర్ సర్కారు అవినీతి చేస్తూ గత ముఖ్యమంత్రులను విమర్శించడం తగదని అన్నారు. కెసిఆర్ కార్మికులకు ఇచ్చిన హామీలలో ముఖ్యంగా మారు పేర్ల మార్పిడి, వయో పరిమితి పెంపు లాంటి ప్రదాన సమస్యలు నెరవేర్చాలని, శ్రీరాంపూర్ సభలో హామీ ఇచ్చిన కొత్త గనులను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ సెక్రటరీలు ఎట్టం క్రిష్ణ, బత్తుల పోచయ్య, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అక్బర్ అలీ, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవీ భూమయ్య, నాయకులు మార్కండేయులు, తాటి రాజయ్య తదితరులున్నారు.

# రైతు పెట్టిన పెట్టుబడిన రెట్టింపు స్థాయిలో పొందాలంటే 30శాతం పెంచాలి

- ఎఐకెఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు చలపతి రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రైతులకు మద్దతు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నాయని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు జెవి చలపతి రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాల 3వ కౌన్సెల్ సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడారు. నక్సల్స్ బరి ఉద్యమాల నుంచి ప్రేరణ పొంది ఎఐకెఎంఎస్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. సంస్థ ఆధ్వర్యంలో రైతు కూలీల సమస్యలపై ప్రధానంగా పోరాటాలు సాగించడం జరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 14 పంటలకు గానూ మద్ధతు ధరని 7శాతం పెంచిందన్న ఆయన రైతు పెట్టిన పెట్టుబడిని రెట్టింపు స్థాయిలో పొందాలంటే కనీసం 30శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన స్వామినాథన్ సిఫారస్సులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీని వలన రైతులకు లాభం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పండిన పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని, రైతు బంధును 5 ఎకరాలలోపు పరిమితం చేయాలని సూచించారు. అంతకు ముందు ఎఐకెఎంఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు చంద్రయ్య, సిపిఐఎంఎల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న, నాయకులు మండల వెంకన్న, నరేష్, వెల్తురు సదానందం, కొల్లూరి మల్లేష్, వేల్పుల సాంబయ్య, కాదాసి లింగమూర్తి, రాజకొమురయ్య, అశోక్, శంకరన్న తదితరులున్నారు.

# పల్లెలను తాకిన ఎన్నికల ప్రచార వేడి

- వివిధ రకాల సేవలతో నిత్యం ప్రజల్లో నాయకులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని ప్రతీ పల్లెలో ఎలక్షన్ వేడి రాజుకుంది. బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు హోరాహోరీగా గోడలపై చేతి రాతలతో హోరెత్తిస్తున్నారు. ఇక పలు పార్టీల నాయకులు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతీ రోజూ ప్రజల్లో వార్తల్లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బిజెపి పార్టీ నాయకులు లగిశెట్టి శ్రీనివాస్ మండలంలో సేవా కార్యక్రమాలు విస్తృతం చేయగా, ఈ మధ్య కాలంలో బిజెపిలో చేరిన కనమేణి చక్రాధర్ రెడ్డి ట్రస్ట్ ఏర్పాటు చేసి తద్వారా తన సేవలను ప్రజల్లో కొనసాగిస్తుండగా, మొదటి నుంచి మండలంలో సేవలు అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు జనగామ శరత్ రావు కూడా తన సేవలను ఇంకా విస్తృతం చేశారు. ముఖ్యంగా ఈ ట్రస్ట్‌ల ద్వారా నిరుపేద అమ్మాయిల వివాహానికి పుస్తె మట్టెలు అందించుట, శుభాకార్యాలకు, అశుభకార్యాలకు బియ్యం వితరణ, నగదు సహాయం చేసి ఆ కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు. ఏదేమైనప్పటికీ పోటా పోటీ సేవా కార్యక్రమాలతోనూ పల్లెల్లో ఎలక్షన్ వేడి గతంలో కంటే ముందుగానే మొదలైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో రానున్నది కిసాన్ సర్కార్ కెసిఆర్ సర్కార్ అని బిఆర్ఎస్ నాయకులు అంటావుంటే, కేంద్రంలో మరోసారి మోదీ సర్కారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగురవేస్తామని బిజెపి నాయకులు అంటున్నారు. ఇదంతా నిశితంగా గమనిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన ఫలితాల జోష్‌తో ఎలాంటి ప్రచార ఆర్భాటాలు లేకుండా కేకే మహేందర్ రెడ్డి ప్రజల్లో వెలుతూ, రైతు డిక్లరేషన్, యువత డిక్లరేషన్‌లను ప్రచారం చేస్తూ ఆపద, సంపదలో ఉన్న వారికి తనకు తోచిన సహాయం చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముందుకు వెళుతుండటంతో ఆరు నెలల ముందే పల్లెల్లో ఎన్నికల వేడి మొదలైందని, రానున్న రోజుల్లో ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.







# చుక్కలను అంటుతున్న చికెన్ ధరలు

మంథని - ప్రభాతవార్త

చికెన్ ప్రియులకు ధరలు చుక్కలను అంటుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా మంథనిలో కిలో చికెన్ ధర రూ. 300లకు చేరుకుంది. గత నెల రోజుల క్రితం రూ.200కిలో ఉన్న చికెన్ ఒక్కసారిగా వంద రూపాయలు పెరగటంతో చికెన్ ప్రియులు బెంబేలెత్తిపోతున్నారు. ఒక్కసారిగా చికెన్ ధరలు ఆకాశాన్ని తాకటంతో చికెన్ కొనటానికి ముందుకు రావటం లేదు. చికెన్ తినాలని ఉన్న వారు వాటి గుడ్లను కొనుగోలు చేసుకుని తింటున్నారు. చికెన్ దుకాణాల నిర్వాహకులు తమకు ఫాం నుండి వచ్చే కోడి ధరలు చాలా పెరిగాయని దానితో తప్పనిసరిగా తాము చికెన్ ధరలను పెంచాల్సి వస్తుందన్నారు. ధరలుపెరగటంతో తమకు కస్టమర్లు రావటం లేదని వారు వాపోతున్నారు. ఇక చికెన్ తినాలనుకే వారు కొద్ది రోజుల పాటు కూరగాయలతో సరిపెట్టుకోవాల్సి వస్తుంది.

# ప్రజలందరిపైన గ్రామదేవతల కరుణకటాక్షాలు ఉండాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా

మంథని రూరల్ - ప్రభాతవార్త



గ్రామదేవతల కరుణకటాక్షాలు ప్రజలందరిపైన ఉండాలని అదేవిధంగా ప్రజలు సుఖసంతోషాలతోఉండే విధంగా అమ్మవార్లు చూడాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆరెంద గ్రామంలో బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొడ్రాయి దేవతల ప్రతిష్టాపనతో గ్రామాల్లోని ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని ఆయన అన్నారు. అమ్మవార్ల దీవెనతో అందరు బాగుండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.10వేలు విరాళంగా అందించారు. అనంతరం గ్రామస్థులు చల్లా నారాయణరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జనార్దన్‌రెడ్డి, బక్కయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నూతన కమిటీ ఎన్నిక

- యాదవ సంఘం అధ్యక్షునిగా నక్క తిరుపతి నియామకం

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని పాపయ్యపల్లె గ్రామంలో శనివారం యాదవ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన గ్రామ యాదవ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ సంఘం అధ్యక్షులుగా నక్క తిరుపతి, ఉపాధ్యక్షులుగా చెన్నవేని తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా చెన్నవేణి పర్శరాములు, క్యాషియర్‌గా గోగు మల్లేశం, సలహాదారులుగా బండ అంజయ్యలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి యాదవ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నక్క కొమురయ్య, బండ ఐలయ్య, చెన్నవేని తిరుపతి, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు మా ఓట్లతో తగిన విధంగా బుద్ధి చెబుతాం

- సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరస్వామి గౌడ్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ గీతావృత్తి దారుల పట్ల వివక్ష చూపిస్తోందని, బిసి కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని, బిసి కుల వృత్తుల వారికి లక్ష ఆర్థిక సహాయం చేస్తామన్నా సిఎం 2 రోజుల్లో మాట మార్చి 119 కులాలు ఉన్న బిసి కులాల్లో 14 కులాలకు అవకాశం ఇచ్చి మిగతా బిసి కులాలను పక్కన పెట్టడం ఏంటని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వీరస్వామి గౌడ్ మండిపడ్డారు. శనివారం జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో స్థానిక ఎల్లమ్మ తల్లి దేవాలయం ఆవరణలో గీతా కార్మికులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులను ఆశపెట్టి మోసం చేస్తోందని విమర్శించారు. తొమ్మిది ఏళ్ళ కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పథకం అమలుకు నోచుకోలేదని, ఎక్స్‌గ్రేషియా విషయానికి వస్తే పదివేలు, చస్తే 5 లక్షలు అనే విధంగా ప్రభుత్వం మా చావులు కోరుకుంటుందని, చెట్టుపై నుండి పడ్డ గీతా కార్మికులకు హస్పటల్ ఖర్చులకు 15వేల రూపాయలు, చనిపోతే 25వేల రూపాయలు తాడి కార్పొరేషన్ ద్వారా ఇచ్చి చేతులు దులుపుకుంటున్నదని అన్నారు. వృత్తి పన్ను మాఫీ చేస్తామన్న ప్రభుత్వం 1860 రూపాయలు కట్టి చెట్టు కొట్టే జీవో తెచ్చి గీతా కార్మికులకు గుండె కోత మిగిల్చిందని, గీతా కార్మికులకు తెలంగాణ వచ్చిన తర్వాత గ్రూప్ లోన్లు ఇస్తామని బాహాటంగా ప్రచారం చేసుకుని మోసం చేశారని, గత ఐదు ఏళ్ళుగా ద్విచక్రవాహనాలు ఇస్తామని ఇప్పటి వరకు అతిగతి లేదని, బ్రాండీ షాపులు, బెల్ట్ షాపులతో గీతా కార్మికుల పొట్ట మీద కొడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు ఉందని, గౌడ్ లకు బ్రాండీ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ వల్ల సామాన్య గీతా కార్మికునికి ఏమి ఉపయోగం లేదని, బినామీ పేర్లతో డబ్బున్న దొరలే బ్రాండీషాపులు నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్టు మీదికెళ్ళి పడ్డ గీతా కార్మికులకు సదరం సర్టిఫికేట్ లో టెంపరరీ తప్ప చేతులు, కాళ్ళు, నడుము విరిగి మంచాన పడ్డ గీతా కార్మికులకు పర్మినెంట్ సర్టిఫికేట్ మెడికల్ బోర్డు నుండి రాక నానా అవస్థలు పడుతున్నారని ఇప్పుడు ఐదు లక్షల ఇన్సూరెన్స్ విషయంలో విధి విధినాలు ప్రకటించకుండా గీతా కార్మికులోను అయోమయానికి గురి చేస్తున్నారని అన్నారు. నీరా ప్రాజెక్టు నెక్లెస్ రోడ్ హైదరాబాద్ లో బాహాటంగా ఏర్పాటు చేసి ప్రచారం చేసుకోవడం తప్ప గ్రామీణ గీతా కార్మికుని పరిస్థితి చాలా దారుణంగా ఉందని గీతా కార్మికులంటే ప్రభుత్వానికి చిన్నచూపు ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు చాట్ల తవుడు పోసి కొట్లాట పెట్టిన విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, మరోసారి ఆలోచించి 10 లక్షల గౌడ బంధు ప్రకటించక పోతే రాబోయే రోజుల్లో కేసీఆర్ కు తగిన విధంగా మా ఓటుతో బుద్ధి చెబుతామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు తాళ్ళపల్లి శంకరయ్య గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు గట్టు రామచందర్ గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు జక్కె రాజయ్య గౌడ్, జక్కె అశోక్ గౌడ్, పంజాల వీరయ్య గౌడ్, గీతా కార్మికులు పోశాల శ్రీనివాస్ గౌడ్, జక్కె శ్రీనివాస్ గౌడ్, జక్కె చంద్రమౌళి గౌడ్, జక్కె చేరాలు గౌడ్, జక్కె సమ్మయ్య గౌడ్, గోపగోని సదయ్య గౌడ్, జక్కె రవి గౌడ్, జక్కె శ్రీనివాస్ గౌడ్, జక్కె సుమన్ గౌడ్, జక్కె స్వామి గౌడ్, శ్రీపతి మొగిళి గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే కెసిఆర్ ధ్యేయం

- ప్రజల అభీష్టం మేరకే కొత్త గ్రామ పంచాయితీల ఏర్పాటు

- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్



**సైదాపూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ ధ్యేయమని, ఆ దిశగా కెసిఆర్ పాలన కొనసాగుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం సైదాపూర్ మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ... పాలన పారదర్శకంగా ఉండటానికి, ప్రజలకు సుపరిపాలన అందించడానికి సిఎం కెసిఆర్ చేపట్టిన పరిపాలన సంస్కరణలతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రజల అభీష్టం మేరకే మండలంలో 7 కొత్త గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిపాలన సౌలభ్యం, ప్రజల ప్రయోజనాల కోసం తండాలను గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయితీలకు ప్రత్యేక నిధుల మంజూరుతో మిషన్ భగీరథ, రోడ్ల నిర్మాణం, గ్రామ పంచియితీ భవన నిర్మాణాలు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కోసం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే వ్యవసాయ మార్కెట్‌కు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపిపిల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సారాబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం కార్యదర్శి కాయిత రాములు, సర్పంచ్‌లు యుగేంధర్‌రెడ్డి, కొత్త రాజిరెడ్డి, పాపయ్య, మధుకర్‌రెడ్డి, సుశీల, పద్మజ, సర,ఇ,త, అక్షయ, వెంకట్‌రెడ్డి, ఐలయ్య, శిరీష, ఎంపిటిసిలు మల్లేష్, సంతోష్, భాగ్య, తహశీల్దార్ బావుసింగ్, ఎంపివో సురేందర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... కవ్వంపల్లి సత్యనారాయణ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవున్ని కోరుకుంటున్నామని అన్నారు. రానున్న రోజుల్లో మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా చూడాలని మా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ సుంకరి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల శంకర్, కనుమల్ల రామకృష్ణ, చంచల శ్రీనివాస్, చింతల హరీష్ రెడ్డి, మంద అశోక్ గౌడ్, మల్లేశం, శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ మండలం సింగాపూర్‌లోని కమల ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆండ్ సైన్స్ (కిట్స్) లో నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవం లో భాగంగా శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత కెప్టెన్ వి లక్ష్మికాంతారావు హజరైయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల సర్వతో ముఖాభివృద్ధికి పూర్వ విధ్యార్థులు చేయవల్సిన పనులు ఎన్నో ఉన్నాయని, విద్యాసంస్థ ఉన్నత స్థితిలో ఉంటే అందులో చదివే విధ్యార్థులకు ఎక్కువ వసతులు ఉండటం వలన విధ్యార్థులు మంచి ఉద్యోగాలు పొందుటకు అవకాశం ఉంటుందని, ప్రస్తుతము అన్ని రంగాలలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నదని వాటి పట్ల విధ్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు. పూర్వ విధ్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విధ్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశ మార్గదర్శకము చేయగలరని, సమకాలిన పరిస్థితుల పట్ల అవగాహన పూర్వ విధ్యార్థులకు ఎక్కువగా ఉంటుందని కాలముతో విద్యాసంస్థలో మార్పులు చేయవలసి ఉంటుందని, కొత్త కొత్త ప్రయోగాలు, కొత్త పరికరాలు సమకూర్చవలసి ఉంటుందని, వీటి పట్ల పూర్వ విధ్యార్థులకు ఎంతో అవగాహన ఉంటుందని కెప్టెన్ లక్ష్మి కాంతారావు అన్నారు. పూర్వ విధ్యార్థులు కళాశాలలో ఇనోవేషన్ సెంటర్, ఇంక్యూబేషన్ సెంటర్ మొదలగు వాటిని ఆధునికరించుటకు సహాయం చేయాలని ఉద్బోదించారు. ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ పూర్వ విధ్యార్థులు కళాశాలకు ఎన్నో విధాలుగా సహాయం చేయగలరని, ఆర్థికపరముగా, సాంకేతిక పరంగా కళాశాలకు సహాయ సహకారాలు అందించగలరని, పూర్వ విధ్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు సందర్శించి తమ జూనియర్ విద్యార్థులకు సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలుగా అధ్యాపకులు డాక్టర్ బి వేణుగోపాల్, డాక్టర్ ఎన్ శశికళ, సిల్వర్ జూబ్లి అధ్యాపక సమన్వయ కర్తలు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆరతి, శ్రీనివాస్‌రావులతో పాటు పిఆర్‌వో నర్సింహరెడ్డి పలువురు పాల్గొన్నారు.

# గౌడ సంఘం అధ్యక్షుడిగా మొగిలయ్య



**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షునిగా మొలుగూరి మొగిలయ్య శనివారం ఎన్నికయ్యారు. గౌడ సంఘం ఎన్నికల నిర్వహకులు మాట్లాడుతూ..... తాడికల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు నిర్వహించగా సీక్రెట్ బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికల్లో 145 ఓట్లు ఉండగా మొలుగూరి మొగిలయ్యకు 80, మొలుగూరి అంజయ్యకు 65 ఓట్లు రాగా అంజయ్య పై మొగిలయ్య గెలుపొందినట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. తన నియమాకానికి కృషి చేసిన కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణం లోని బొమ్మలగుడి శివాలయంలో శనివారం బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేశిని కోటి, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, ప్రముఖ వ్యాపారి రామడుగు రవీందర్ రావు పుట్టిన రోజు పురస్కరించుకుని వారి మిత్రులు పేదలకు అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, రామడుగు రవీందర్ రావు, కౌన్సిలర్ పొనగంటి రాము, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన వికలాంగులు



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

వికలాంగులకు కెసిఆర్ ప్రభుత్వం పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో వికలాంగులు జెల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు తెలిసిన తెలంగాణ బిడ్డగా వారి అవసరాలను గుర్తించి గతంలో ఇచ్చే వికలాంగుల పెన్షన్ 3116 రూపాయలను తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వెయ్యి రూపాయలు పెంచుతూ కెసిఆర్ నిర్ణయం తీసుకోవడంతో వచ్చే నెల నుంచి 4116 రూపాయలు వికలాంగులకు పెన్షన్ రూపంలో అందనుండగా, చిప్పలపల్లి గ్రామ వికలాంగుల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు అప్పటి ప్రభుత్వం వికలాంగులను గు ర్తించిన పాపన పోలేదని, ఇప్పటి స్వరాష్ట్ర తెలంగాణలో వికలాంగులకు చేయూతనిస్తూ మన ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్న విషయం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ప్రజలకు తెలపాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తాడేపు జ్యోతి, ఎల్లం, మాజీ ఎంపిసి వైస్ చైర్మన్ కొమ్మేట రాజమల్లు, ఫ్యాక్స్ డైరెక్టర్ గాడిచెర్ల రామచంద్రం, మాజీ సర్పంచ్ చందనపు రాజయ్య, గాడిచర్ల భరత్, పోతారం సతీష్, శ్రీను, పొన్నాల లింగం, కొమ్మేట శ్రీనివాస్, వెంకటేష్, మహిళలు, పాల్గొన్నారు.

# పలు వివాహాలకు ఆర్థిక సహాయం అందించిన జడ్పీటిసి బొద్దుల



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మొహమ్మద్ హబీబ్ ఖాన్ కూతురు వివాహానికి, సాదిక్ ఖాన్ కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే ఆయన స్పందించారు. కెసిఆర్ సేవా దళం నాయకుల ద్వారా వారికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. అడిగిన వెంటనే స్పందించి, సహాయం అందించినందుకు బొద్దుల లక్ష్మణ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ల కాంతయ్య, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్, పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, జిల్లా నాయకులు అమరగాని శ్రీనివాస్ గౌడ్, హైమద్, జాంగ్గీర్, ఎండి.సోహెల్, రవితేజ, అవినాష్, మసమీర్ ఖాన్, షోయబ్ ఖాన్ తదితరులున్నారు.

# ప్రజాప్రతినిధులకు సన్మానం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం చేపట్టిన సుపరిపాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఎంపిడిఓ గంగుల లలిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలను సన్మానిం చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు సుపరిపాలన అందుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తలు అభిప్రాయపడ్డారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో తాము భాగస్వామ్యులు అయి యనందుకు సంతోషంగా ఉందని సన్మాన గ్రహిత అభిప్రాయ పడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసినప్పుడే పాలనలో పారద ర్శకత ఉంటుందని అన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మల్లెత్తుల శ్రీనివాస్, పాలకుర్తి సర్పంచ్ జగన్‌తోపాటు పలువురు ఎంపిటిసిలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిఓ షబ్బీర్ ఫాషా, పంచాయతీ రాజ్ ఎఈ శ్రీనివాస్, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, వెంకన్నతోపాటు జడ్పిటిసి సంధ్య ఉన్నారు.

# మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

**- ఆర్థిక సహాయం అందజేత**



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన పోతరాజు కొమురయ్య గత కొద్ది రోజుల క్రితం మృతి చెందగా శనివారం గ్రామ సర్పంచ్ నీల కుమార స్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆయన మృతుని కుటుంబానికి మూడు వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట వార్డు సభ్యులు మొండయ్య, రెడ్డిరాజుల బిక్షపతి, జంపయ్య, సది, నీల శ్రీనివాస్, రెడ్డి రాజుల రమేష్, పున్నం చందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో చోరీ

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌లో చోరీ జరిగింది. సెంటర్‌లోని కోడి గుడ్లతోపాటు ఇతర సరుకులు మాయం కాగా, కొన్ని సరుకులు ధ్వంసం అయ్యాయి. చోరీ ఎలా జరిగిందనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సూపర్ వైజర్ అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు.

# కిలోమీటర్ల మేర నడిచిన అందని కనీస ఉపాధి హామీ దినసరి కూలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గణేష్**



**ముత్తారం, ప్రభాతవార్త.**

కిలోమీటర్ల మేర నడిచిన శ్రమకు తగిన కనీస ఉపాధి హామీ దినసరి కూలి అందడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. ముత్తారం మండలం నుంచి రోజు 5 కిలోమీటర్ల మేర దూరంలో అడవీలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం శనివారం కాలినడకన వెళ్లి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలు ముత్తారం మండల కేంద్రం నుంచి పోను 5 కిలోమీటర్లు, రాను 5 కిలోమీటర్లు మొత్తం 10 కిలోమీటర్లు కాలినడకన నడుస్తూ మండుటెండల్లో పని చేసిన శ్రమకు తగ్గ కూలీ అందడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొలతల వల్లనే ఉపాధి కూలీలకు దినసరి కూలీ పడటం లేదని అన్నారు. రోజు రోజుకు కూలీల సంఖ్య తగ్గిపోతుందని, దీని కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలేనని అన్నారు. కూలీలకు వేసవి కాలం ఛార్జీలు, ట్రావెలింగ్ ఛార్జీలు ఇవ్వడం లేదని, పని ప్రదేశంలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన కనీస సౌకర్యాలు కల్పించాలని,ర అదేవిధంగా ముత్తారం గ్రామానికి పర్మినెంట్‌గా ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే కూలీలు అంతా కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలోఉపాధి కూలీలు బీమక్క, చిన్న లక్ష్మి, కిష్టయ్య, ధర్మరాజు, రామస్వామి, బీమయ్య తదితరులున్నారు.

# తెలంగాణ రన్‌ను జయప్రదం చేయండి

**- ముత్తారం ఎస్ఐ బేతి రాములు**

**ముత్తారం, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 12వ తేదీన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని పోలీస్, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనుందని ముత్తారం ఎస్ఐ బేతి రాములు తెలిపారు. మంథని పట్టణం బొక్కల వాగు కొత్త బ్రిడ్జీ నుంచి ఉదయం 5.30గంటలకు తెలంగాణ రన్ ప్రారంభమై, అంబేద్కర్ చౌరస్తా మీదుగా, ఆర్టీసీ బస్ డిపో దగ్గర యు టర్న్ చేసుకొని మంథని జూనియర్ కాలేజీ గ్రౌండ్ వరకు జరుగనుందని తెలిపారు. పాల్గొనదలచిన వారు ముత్తారం పోలీస్ స్టేషన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని, రిజిస్టర్ చేసుకున్న వారికి టీ షర్ట్ ఉచితంగా ఇవ్వ బడుతుందని తెలిపారు. రన్‌లో పాల్గొనే వారు ఖచ్చితంగా షూస్ ధరించాలని, ఉదయం 5.30గంటలకు ముందుగానే మంథనిలోని బొక్కల వాగు బ్రిడ్జీ వద్దకు చేరుకొని రిపోర్టు చేయాలని అన్నారు. తెలంగాణ రన్‌లో మొదటగా 2కె రన్ చేరుకున్న పది మందికి బహుమతి, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర్హులను గుర్తించి ఇండ్ల స్థలాలు కేటాయించండి



**పాలకుర్తి, ప్రభాతవార్త.**


మండలంలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామానికి చెందిన దళితులు శనివారం సమ్మక్క గద్దెల వద్ద సమావేశమై మీడియాతో మాట్లాడారు. ఇటీవల అధికారులు కొంత మందికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నారని, ఆజాబితాలో అర్హులైనటువంటి దళితులకు కూడా అవకాశం కల్పించాలని వారు పేర్కొన్నారు. సర్వే నెంబర్ 467లో గత రెండు, మూడు రోజుల క్రితం పాలకుర్తి రెవెన్యూ అధికారులు 75 మందికి ఇండ్ల స్థలాలు కేటాయించారని, ఇందులో అర్హులైనటువంటి దళితులకు కొంత మందికి ఇండ్ల స్థలాలు రాలేదని, అధికారులు ఈ విషయంలో మరోసారి పునారాలోచన చేసి, అర్హులను గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. తమ ఆర్థిక స్థితి గతులను కూడా దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని దళిత నాయకుడు మామిడిపల్లి బాపయ్య, ఈసాలతక్కళ్లపల్లికి చెందిన గాలిపల్లి దుర్గయ్య, కాంపల్లి రాజలింగు, రడపాక రాములు తదితరులు అధికారులను కోరారు.

# తాడిచెట్టు ఎక్కి నిరసన తెలిపిన గౌడన్నలు

## బీసీ బంధు పై అసంతృప్తి వ్యక్తం చేస్తు

రామగిరి-(ప్రభాతవార్త)

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ బంధు అమలు పై అసంతృప్తి వ్యక్తం చేస్తు సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిర్ అంజన్న గౌడ్ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గీత కార్మికులు తాడిచెట్టు ఎక్కి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అని ప్రకటించి అందులో నుండి గౌడ కులాన్ని మినహాయించడం చాలా బాధాకరమని అన్నారు.రైతు బంధు,దళిత బంధు మాదిరిగానే గౌడ బంధు ప్రకటించి ప్రతి గీత కార్మికునికి 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు.చనిపోయిన తర్వాత వచ్చే భీమా కన్నా బ్రతికుండగా ఇచ్చే భరోసా కావాలని వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఈ పథకంలో గౌడ కులాన్ని చేర్చాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్యాల మోహన్ గౌడ్,ముత్యం సతీష్,బొల్లెపల్లి కృష్ణ,బత్తిని నర్సయ్య,మల్యాల గణపతి,బూరుగు రమేష్,వీరవేని వెంకన్న,గడ్డం సంపత్,తాటి సురేష్,కుర్ర ధనుంజయ్,ముత్యం నాగరాజు,వడాల మొగిలి మరి కొందరు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం

### -ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.అరుణ

కరీంనగర్ టౌన్ (ప్రభాతవార్త):

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలత్‌లు ఉపయోగ పడుతాయని, రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.అరుణ తెలిపారు. శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్‌లను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శాంతి సామరస్య వాతావరణంలో సువలైనా పద్ధతిలో కేసులు పరిష్కరించుకోవాడానికి చక్కటి వేదిక లోక్ అదాలత్ అని అన్నారు. న్యాయవాదులు, కక్షిదారులకు సూచించిన విధంగా కేసులను రాజీ చేసుకుని ఆర్థిక ఇబ్బందులు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లలో ఇరు ఇపార్టీలకు సమన్యాయం అందించడం జరుగుతుందని, సాధారణంగా కోర్టు కేసులలో క్రింది కోర్టులలో కేసు ఓడిపోతే హైకోర్టు, సుప్రీం కోర్టు వరకు వెళ్ళవచ్చిని, అదే లోక్ అదాలత్ ద్వారా కేసులను ఇరుపక్షాల సమ్మతితో కేసులను పరిష్కరించడం జరుగుతుంది. కాబట్టి ఈ కేసులు పై కోర్టుకు వెళ్లాల్సిన పని లేదని తెలిపారు. ఈ జాతీయ అదాలత్ ద్వారా రాజీపడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల చట్టానికి సంబంధించిన కేసులు, బ్యాంకు కేసులు, చిట్ ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడునని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా, సెషన్ జడ్జి ఎస్.శ్రీవాణి, కరీంనగర్ ఎసిపి మదన్‌లాల్, 3వ అడిషనల్ స్పెషన్ జడ్జి సాదన, ఇతర సెషన్ జడ్జీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌కు ప్రచారాలపై ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదు

**-ప్రభుత్వం రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేసి 25 రోజులు గడుస్తున్న అకౌంట్‌లో జమకాని డబ్బులు**

**-రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను**

కరీంనగర్ టౌన్ (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల పేరుతో సీఎం కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంజాయ్ చేస్తున్నారని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండిపడ్డారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ.. ఓ పక్క రైతులు ఆరుగాలం శ్రమించి ఎండనకా వాననకా ఐకేపీ సెంటర్లలో రైతుల వడ్లు కొనక రైతులు పడిగాపులు కాస్తున్నారని, రైతులు దేశానికి వెన్నుముక అని చెప్పి రైతుల నడ్డి విరుస్తున్నారని ఆయన అన్నారు. రామడుగు మండలంలో నష్టపోయిన పంటను పరిశీలించిన సీఎం కేసీఆర్ దాదాపు మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉత్సవాల పేరుతో వందల కోట్లు ప్రజాధనాన్ని సీఎం కేసీఆర్ వృధా చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే పండించిన పంటను కొనుగోలు చేయాలని, ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే త్వరలోనే కలెక్టరేట్ ముందు ధర్నాలు నిరాహార దీక్షలు చేపడతామన్నారు.




# ప్రజలకు పారదర్శక, సుపరిపాలన అందించడానికి సీఎం కెసిఆర్ కృషి

కొండమల్లేపల్లి, జూన్ 10 (ప్రభాతవార్త)

పాలన పారదర్శకంగా ఉండటానికి, ప్రజలకు సుపరిపాలన అందించడానికి సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పరిపాలనా సంస్కరణలు తెలంగాణ సత్వర అభివృద్ధికి దోహదపడుతున్నాయని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని తొమ్మిదేండ్లు పూర్తిచేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యంతో సమిష్టికృషితో నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అత్యద్భుతంగా ఫలితాలను సాధిస్తూ ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ మారిందని ఆయన తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతన జిల్లాలను, మున్సి పాలిటీలను, మండలాలను, గ్రామపంచాయితీలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో నూతన కలెక్టరేట్లు, ఎస్‌పి ఆఫీసు, మండల పరిషత్ ఆఫీసు, గ్రామ పంచాయితీ భవనాలు నిర్మించుకొని ప్రజలందరికీ సుప రిపాలన అందిస్తున్నామని తెలివి -రు. దేశంలోని ఏరా ష్ట్రంలోనూ లేనివిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందిస్తున్న ఆసరా సాయం, పేదల జీవితాల్లో వెలుగునిస్తుందని ఆయన అన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన అన్నారు. చేతివృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనుకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ అని, స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. వైద్యరంగంలో ఎంతో పురోగతి సాధిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.



# హెల్మెట్ వినియోగంపై పోలీసుల బైక్ ర్యాలీ

## హెల్మెట్ లేని వాహనదారులకు పువ్వులు పంపిణి

గంభీరావుపేట, (ప్రభాతవార్త):




హెల్మెట్ వినియోగంపై గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయానిస్తే కలిగే అనార్ధాలను ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించని వారికి వినూత్నంగా పువ్వులు అందచేశారు. హెల్మెట్ ధరించిన వారికి స్వీట్లు అందచేసి వారిని పోలీసులు అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్‌రెడ్డితో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్‌కు ధన్యవాదాలు తెలిపిన వికలాంగుల సంఘ నాయకులు

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త) :

జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జగిత్యాల జిల్లా దివ్యాంగుల ముఖ్య నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగులకు రూ.4016/- పెన్షన్ అందజేస్తామని ప్రకటించగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముఖ్యమంత్రికి,ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్,దాసరి శ్రీనివాస్,అజ్జర్ ఖాన్,ప్రవీణ్,రాజేష్,కుమార్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

వేములవాడ, (ప్రభాతవార్త) :

ద్విచక్ర వాహనదారులు ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పక ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని పట్టణ సిఐ వెంకటేష్ కోరారు. వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతం నుండి పోలీస్ స్టేషన్, రాజన్న ఆలయం మీదుగా తిప్పాపూర్ బస్ స్టేషన్ వరకు శనివారం ద్విచక్ర వాహనదారులతో కలిసి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేష్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

# ఎమ్మెల్యే టికెట్ అడగడంలో తప్పేముంది...

**- అధిష్టానం ఆశీస్సులు ఎవరికి ఉంటే వారికి టికెట్ వస్తుంది**

చందుర్తి, (ప్రభాతవార్త) :

ఎమ్మెల్యే టికెట్ అడగడంలో తప్పేముంది...పార్టీ అధిష్టానం ఆశీస్సులు, రాజన్న దీవెనలు ఎవరికి ఉంటే వారికి టికెట్ వస్తుందని చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత లక్ష్మీనరసింహారావు అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సేవ చేయడమే తమ ధ్యేయమని, గ్రామాల్లో సేవా దృక్పథంతో రాజకీయంతో సంబంధం లేకుండా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు ఎవరికి ఉంటే వారికే టికెట్ వస్తుందన్నారు. టికెట్ అడగడంలో తప్పేముందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. వేములవాడలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై మండిపడ్డారు. ప్రతిఒక్కరికి ఫ్లెక్సీలు కట్టుకునే అధికారం ఉందన్నారు. ఫ్లెక్సీలు తొలగించిన అధికారులను మందలించడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు అధికార పార్టీ అండదండలతో కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ సమావేశంలో సింగిల్విండో చైర్మన్ జలగం కిషన్‌రావు, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

మున్నూరుకాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరే దశరథం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరే దశరథం డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ మున్నురుకాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్‌కుమార్, తెలంగాణ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే మహేంధర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మెట్‌పల్లిలో నిర్మాణంలో ఉన్న మున్నూరుకాపు సంఘ ప్రహారీ గోడను అక్రమంగా కూలగొట్టిన వారిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని సంఘం పక్షాన కోరారు. ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు కుల సంఘాల భవనాలకు, బాల, బాలికల కోసం హాస్టల్ వసతి కోసం ప్రభుత్వం స్థలం, నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వంను మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంను కోరాలని, కొండగట్టులో నిర్మిస్తున్న మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రంకు పార్టీల కతీతంగా మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. బిసి ఎ గ్రూప్ నుంచి తీసి వేసి గ్రూప్ ఏ లో చేర్చాలని బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహనకు వినతిపత్రం సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారి విజయ్, కార్యదర్శి క్యాస రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యాక్షుడు వొడ్నాల జగన్, మెట్‌పల్లి మున్నూరుకాపు నేత, కౌన్సిలర్ ఒజ్జెల బుచిరెడ్డి, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ, మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం జిల్లా, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఉచిత మెడికల్ కిట్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

సామాజిక భద్రత కోరుకునే ఉద్యోగి సామాజిక బాధ్యత నిర్వహించాలని టిఎస్‌సిపిఎస్‌ఈయు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టిఎస్‌సిపిఎస్‌ఈయు జగిత్యాల జిల్లా శాఖ మరియు ఎమ్ఎస్‌బిడి. కామ్ సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ చికిత్స కిట్స్ పంపిణీ కార్యక్రమం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో ఎమ్ఎస్‌బిడి. కామ్ ఆర్థిక సహకారంతో ఉచిత మెడికల్ కిట్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్‌బిడి నిర్వాహకులు మాచర్ల నవీన్ మహేష్, టిఎస్‌సిపిఎస్‌ఈయు నాయకులు మ్యాన పవన్‌కుమార్, గంగాధరి మహేష్, సర్వ సతీష్, గొల్లపల్లి మహేష్‌గౌడ్, బోగ శ్రీనివాస్, సిర్ర శ్రీనివాస్, శంకర్, సుధాకర్, రవి, పిఆర్టీయు నాయకులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, బోయినపల్లి ఆనందరావు, రాపర్తి నర్సయ్య, పిఆర్టీఎఫ్ నాయకులు తుంగూరి సురేష్, విజయనంద్, రవీంధర్



ఎస్టీయు నాయకులు బైరం హరికిరణ్, మచ్చ శంకర్, టిపియుఎస్ నాయకులు ఒడన్నాల రాజశేఖర్, బిటిఎఫ్ నాయకులు శంకర్, వివిధ సంఘాల భాధ్యులు పొన్నం రమేష్, తాటిపాముల రమేష్, కల్వకొట కార్తీక్, కుంబల శ్రీనివాస్, ఎలిగేటి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి యాక్షన్ ప్లాన్ అమలు చెయ్యని ఏకైక రాష్ట్రం తెలంగాణ

## ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

*వెల్గటూర్,ప్రభాతవార్త :*

భారతదేశంలో బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేయని ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమే అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో శనివారం డిసిసి చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే తెలంగాణ రాష్ట్రనీటి ప్రయోజనాలను శాశ్వతంగా బలిపెట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తుమ్మిడి హట్టి కేంద్రంగా ప్రాణహిత జలాలను మళ్లింపజేసి ఒకే లిఫ్టుతోని ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని 38 వేల కోట్లు అంచనా వ్యయంతో ప్రాజెక్టు రూపొందించడం జరిగిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ తమ సొంత ఇంజనీరింగ్ ఆలోచనతో ఒక లిఫ్టుతో వచ్చే నీటికి మరో రెండు లిఫ్టులు అదనంగా చేర్చి, నిర్మాణ భారాన్ని తెలంగాణ ప్రజలపై శాశ్వతంగా మోపారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి దశాబ్దకాలం గడుస్తున్నా మెడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణం తప్పదాని ఎగువన నీటి లభ్యత ఉన్న తుమ్మిడి హట్టి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎందుకు ఆపేశారని ఆయన ప్రశ్నించారు. దేశంలో బిసి యాక్షన్ ప్లాన్ అమలు చేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. జిల్లా మంత్రిగా వ్యవహరిస్తున్న కొప్పుల ఈశ్వర్ జిల్లాలో ఉన్న చెక్కెర ఫ్యాక్టరీని



పునఃప్రారంభంలో ఎందుకు కాలయాపన చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభం కావడం వల్ల ఇటు రైతాంగానికి అటు కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు పుదరి రమేష్, స్థానిక సర్పంచ్ మెరుగు మురళిగౌడ్, బందెల ఉదయ్, సందీప ్ రెడ్డి, తిరుపతి, వ ెంకటస్వామి, శ్రీనివ ాస్, వినేంక శ్రీనివాస్, మేరుగు నరేష్, లక్ష్మణ్, శశి, జన ర్ధన్, శ్రీధర్, హరి, నరేష్, సురేష్, అజయ్, నర్సయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎ నేషనల్ అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబరుగా భూపెల్లి జ్యోతి ఎన్నిక

*రామగిరి(కమాన్‌పూర్)-ప్రభాతవార్త*

కమాన్‌పూర్ మండల కేంద్రం లోని దాసరిపల్లెకి చెందిన భూపెల్లి జ్యోతి బిఎస్ఎ నేషనల్ అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబరుగా ఎన్నికయ్యారు. సామాజిక సేవా కార్యకర్తగా అనేక కార్యక్రమాలు చేస్తూ శ్రీ ఆదివరాహ స్వామి ఆలయ డైరెక్టర్ గా ఎన్నికైన నాటినుండి ఆలయ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నందుకుగాను పలు సామాజిక సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకోని గత సంవత్సరం నవంబరులో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి నేషనల్ అవార్డు(బెస్ట్ ప్రోగ్రెసివ్ ఉమెన్)గా ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమి ఇంటర్నేషనల్ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా ఈ అవార్డు అందుకన్నట్లు భూపెల్లి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే వెలుగు ఫౌండేషన్ ఆద్వర్యంలో మంచిర్యాల వారు బెస్ట్ ఐకాన్ అవార్డు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు బహుజన సాహిత్య అకాడమి వారు తన సేవలను గుర్తించి తనలాగే మట్టిలో మాణిక్యాలను వెలికితీసి మరుగున పడిపోతున్న ఎందరో కళాకారులను గుర్తించే భాగంగా నల్లా రాధాకృష్ణ చే భూపెల్లి జ్యోతి ని నేషనల్ అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబరుగా ఎన్నిక చెయ్యడం జరిగిందన్నారు. బహుజన సాహిత్య అకాడమి నేషనల్ వారి చేతుల మీదుగా అవార్డు అందుకోని అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు అదే నేషనల్ అవార్డు సెలెక్షన్ కమిటీలో మెంబరుగా ఎన్నికైనందుకు భూపెల్లి జ్యోతి హర్షం వ్యక్తం చేస్తూ నేషనల్ అవార్డు సెలెక్షన్ కమిటీ మెంబరుగా ఎన్నిక చేసినందుకు నల్లా రాధాకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ముగిసిన వేసవి శిక్షణ తరగతుల వేడుకలు

*కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:*

జిల్లాలోని బాలభవన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన వేసవి శిక్షణ తరగతులు ముగిసిపోయాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన బాలభవన్ వేసవి శిక్షణ తరగతుల ముగింపు వేడుకల కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేసవిలో బాలభవన్ వేసవి శిక్షణ తరగతుల ద్వారా దాదాపు 900లకు పైగా పిల్లలు సంగీతము, ఫోక్ డాన్స్, డ్రాయింగ్, మృదంగం, టైలరింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగ, క్లాసికల్ డ్యాన్స్, చెస్, అబాకస్, అంశాలలో శిక్షణ పొందారు. ఈ వేసవి 45 రోజుల క్యాంపులో చెస్, అబాకాసు, క్లాసికల్ డాన్స్‌లపై శిక్షణను ఇవ్వడం జరిగిందని, యోగ మాత్రం ఏడాది మొత్తం కొనసాగుతాయని బాలభవన్ నిర్వహకులు తెలియజేశారు. కాగ ముగింపు వేడుకలలో పలువురు చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. వేసవి ముగింపు వేడుకలలో బీసీ సంక్షేమ , పౌరసరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేమర్ వై. సునీల్‌రావు, జిల్లా పాలనాధికారి ఆర్. వి. కర్ణన్, జడ్పి సీఈఓ ప్రియాంక, అదనపు కలెక్టర్‌లు శ్యామ్ ప్రసాద్‌లాల్, గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవ ఇస్లావత్, ఇతర ప్రజాప్రతనిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించిన జిఎం ఆర్జీత్రీ ఎ.మనోహర్

*రామగిరి-ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, క్రీడాకారుల సంక్షేమానికి ఎప్పుడు వెనకాడదని జిఎం ఆర్జీత్రీ ఎ. మనోహర్ అన్నారు. శనివారం రోజు సెంటినరికాలనిలోని స్థానిక రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నూతనంగా 8లక్షల వ్యయంతో నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును జిఎం ఆర్జీత్రీ ఎ. మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎప్పుడు వెనకాడదని క్రీడాకారుల కోసం కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలను సంస్థ చేపడుతుందని, ఇలాంటి క్రీడా మైదానాలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం ప్రతినిధి టి. వెంకటేశ్వర్లు, సివిల్ డిజీఎం పద్మరాజు, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ ఈ. లక్ష్మీ నారాయణ, డివైపిఎం ఎం. రవిందర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బి. వెంకటేశ్వర్లు తోపాటు ఇతర అదికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి వికలాంగులు క్షీరాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



వికలాంగు పెన్షన్ వెయ్యి రూపాయలు ప్రభుత్వం పెంచడాన్ని హర్షిస్తూ వికలాంగులు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి అనుకూలంగా నినాదాలు చేశారు. వికలాంగుల పట్ల కెసీఆర్ దేవుడని పలువురు వికలాంగులు ముఖ్యమంత్రిని కొనియాడారు. కార్యక్రమంలో వికలాంగుల నాయకులు చేని వెంకటస్వామి, పెంటయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం అధికారం కాదని, బాధ్యతని గుర్తించి సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ
- తెలంగాణ సుపరిపాలన దినోత్సవం వేడుకలు





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగం అధికారం కాదని, బాధ్యతని గుర్తించి సేవలందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ సువరిపాలన దినోత్సవం వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్, డిసిపి వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పరిపాలన సౌలభ్యం కోసం రూపొందించిన నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు, వివిధ శాఖలలో తీసుకొని వచ్చిన సంస్కరణలను వివరిస్తూ రూపొందించిన వీడియోను తిలకించారు. తెలంగాణ సువరిపాలన దినోత్సవం సందర్భంగా పంచాయతీ రాజ్, నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, ఆర్అండ్‌బి, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తమ శాఖలో వచ్చిన మార్పులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల గడప వద్దకు ప్రభుత్వ పాలన, పథకాలను అందించేందుకు ప్రభుత్వం పరిపాలన సులభతరం చేసిందని, నూతన జిల్లాలు రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వ పాలనలో ఈ గవర్నెన్స్ పెరిగిందని అన్నారు. ప్రభుత్వం వివిధ రకాల అనుమతులను సింగిల్ విండో ద్వారా అందించే పాలసీలను రూపొందించిందని చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ, ఈగవర్నెన్స్, సింగల్ విండో అనుమతులు జారీ వంటి విప్లవాత్మకమైన సంస్కరణల వల్ల మంచి ఫలితాలు సాధించామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న దనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని, వ్యవసాయ శాఖలో నీటి పారుదల శాఖ మొదలు విభాగాలలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నూతనంగా మున్సిపల్ చట్టం, పంచాయతీ రాజ్ చట్టాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు వెంకట మాధవ రావు, కె.వీరబ్రహ్మచారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఈఈ ఆర్అండ్ బి నర్సింహా చారి, మిషన్ భగీరథ ఈఈ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ప్రభుత్వ సిబ్బంది తదితరులున్నారు.

# రాజీమార్గమే... రాజామార్గం

- జాతీయ లోక్ ఆదాలత్‌లో 578 కేసుల పరిష్కారం.. సీనియర్ సివిల్ జడ్జ్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** నిత్య జీవితంలో చిన్న చిన్న విషయంలో సహనం, విచక్షణ కోల్పోయి, నేను అనే అహంతో అనేక తగాదాలు కొనితెచ్చుకుని, సమస్యల వలయంలో జీవితాలను ముడిపెట్టడం, కాలాన్ని వృదా చేయడం సరియైనది కాదని సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి అలేఖ్య అన్నారు. శనివారం హుజురాబాద్ కోర్టులో జాతీయ లోక్ ఆదాలత్‌ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం నిర్వహించారు. ఇట్టి లోక్ ఆదాలత్‌లో సీనియర్ న్యాయమూర్తులు డివి నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జ్, సీనియర్ జడ్జ్ యత్రతి అరుణ్‌కుమార్, గాయత్రిలు పాల్గొన్నారు. కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్‌లో పడిపోయిన కేసులలో లోక్ ఆదాలత్‌కు ఇరు వర్గాలను పిలిపించి ఒక్కరోజే 567 సివిల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించినట్లు సీనియర్ జడ్జ్ అలేఖ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిపి కె శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కోర్టులో న్యాయ విచారణ ఎదుర్కొంటున్న ఇరువర్గాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న చిన్న తగాదాలు సంప్రదింపులు, చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు.




# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి భావితరానికి మంచి భవిష్యత్తు అందించాలి





- సోదరుల్లాగా కలిసి పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన, జవాబుదారితనం పెరిగింది
- ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన సంస్కరణల వల్ల ప్రజల వద్దకు పాలన
- రాజకీయ పలుకుబడి, దళారుల ప్రమేయాలు లేకుండా ఆన్‌లైన్ ద్వారా పరిపాలన
- రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో శాంతిభద్రతలు, సుగామమైన సువరిపాలనను అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన సువరిపాలన దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎన్నో ఉద్యమాలు, ఎందరో త్యాగధనులు ఆత్మబలిధానాలు ఉద్యమ పోరాటాలను చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంతో పాటు సుగామమైన సువరిపాలనను ప్రజలకు అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సోదేడ్డలా కలిసి పనిచేయాలని తెలిపారు. తెలంగాణ ప్రజలందరూ జరుపుకునే పండుగ దశాబ్ది ఉత్సవాలని, రంజాన్, దసరా, క్రిస్మస్ పండుగల్లా అన్ని మతాల ప్రజలు 21 రోజుల పాటు జరుపుకునే పండుగ దశాబ్ది ఉత్సవాలు అని అన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం జిల్లాలో ఒక కలెక్టర్‌ను కలవాలంటే క్షేత్రస్థాయిలో పనినిమిత్తం వెళ్ళిన కలెక్టర్ తిరిగి ఎప్పుడు వస్తారో తెలియక ఎదురుచూసే పరిస్థితులు ఉండేవని, సమస్యల పరిష్కారం కోసం అధికారులు చుట్టూ ప్రజలు తిరగాల్సిన అవసరం లేకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన సంస్కరణల వల్ల ప్రజల వద్దకే పాలన, సులభతరమైన సువరిపాలన తీసుకురావడం జరిగిందన్నారు. ఎటువంటి ఆలస్యం జరుగకుండా జిల్లాల పునర్విభజన చేయడం జరిగిందన్నారు. జిల్లా కార్యాలయాలన్నింటికి ఎక్కడెక్కడో కాకుండా అన్ని ఒకేచోట ఉండేలా ప్రతి జిల్లాకు ఒక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాలను నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. ధరఖాస్తు లేకుండా రాజకీయ పలుకుబడి, మధ్యవర్తి ప్రమేయం ఉండకుండా ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి సమస్యను అక్కడిక్కడే పరిష్కరించడంతో ప్రజల్లో ప్రభుత్వాలపై నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయని అన్నారు. నిరంతరం ఏదో సమస్యతో కొట్టుమిట్టాడుతున్న భావితరానికి బంగారు భవిష్యత్తును కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి, వైద్య కళాశాల, టీటీడీ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సిస్టం వంటి ఎన్నో అద్భుతమైన, ఐటీ టవర్ లాంటి అభివృద్ధి పనులను చేపట్టుకోవడం జరిగిందన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురై వెనకకు నెట్టివేయబడిన తెలంగాణ ప్రాంతం, ఇప్పుడు అద్భుతంగా అభివృద్ధిని సాధించిందన్నారు. భారతదేశంలో పారిశ్రామిక అభివృద్ధిని సాధించాలంటే ప్రథమ స్థానంలో నిలిచేలా హైదరాబాద్ ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ .. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల వల్ల ప్రజల వద్దకే పరిపాలన వచ్చిందన్నారు. తాను పీవో ఐటిడిఏ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో పనిచేసే కాలంలో 75 మండలాలు ఉండేవని, అందులో ఒక చివరి ప్రాంతం నుండి మరో చివరి ప్రాంతానికి చేరుకోవాలంటే నాలుగున్నర గంటల ప్రయాణం పట్టేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం చిన్న జిల్లాలను ఏర్పాటు చేయడం వల్ల ఎంతో సమయం ఆదా అవుతుందన్నారు. పరిపాలనను ప్రజల వద్దకు చేర్చేలా జిల్లా అధికారుల కార్యాలయాలన్నింటిని ఒకే చోటుకు చేర్చేలా సమీకృత అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించడంతో పాలన ప్రజలకు మరింత చేరువైందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గతంలో రెండు ప్రైవేటు మెడికల్ కాలేజీలు, ఉంటే జిల్లాల పునఃవిభజన తరువాత కొత్తగా ఏర్పాటు చేసిన ప్రతి జిల్లాను సస్యశ్యామలం అందంగా తీర్చానించారు. ఈ సందర్భంగా దశాబ్ది ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర్ మేయర్ వై.సునీల్‌రావు, అదనపు కలెక్టర్లు జీ.వీ.శ్యాంలాల్, గరిమా అగర్వాల్, జడ్పీసీఈవో ప్రియాంక, కరీంనగర్ ఆర్డీవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ రామ్‌కుమార్, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఎలక్ట్రిసిటీ ఈఈ గంగాధర్, సీపీవో కొమురయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సిరిసిల్ల జిల్లా: రుద్రంగి, బోయినపల్లి
జగిత్యాల: మేడిపల్లి, సారంగపూర్, బుగ్గారం
కరీంనగర్: కరీంనగర్ టౌన్, రూరల్, క్రైం, హుజూరాబాద్ టౌన్, రూరల్
పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి టౌన్, రూరల్, క్రైం కమాన్‌పూర్, అంతర్గాం, రామగుండం
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364